


RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

నిజానికి రాయల్ స్వరం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNALISM

గుంటూరు, సంపుటి : 03 సంచిక : 180 | శుక్రవారం 13 - 3 - 2026 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-03 ISSUE - 180 | CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO | 13 FRIDAY MARCH 2026 | PAGES : 8 | Rs :2-00


## ఇది ప్రారంభం మాత్రమే... గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది: రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ : లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, దేశ ఇంధన భద్రతపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ తప్పుడు విదేశాంగ విధానాల కారణంగా దేశం త్వరలో గ్యాస్, పెట్రోల్ వంటి ఇంధనాల విషయంలో తీవ్ర సవాళ్లు ఎదుర్కోబోతోందని హెచ్చరించారు. గ్యాస్ కొరతతో దేశం అల్లాడుతోంది... ఇది ప్రారంభం మాత్రమే అని అన్నారు. ప్రజల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం తక్షణమే మేల్కొని, తగిన ఏర్పాట్లు చేయాలని గురువారం డిమాండ్ చేశారు.పార్లమెంట్ వెలుపల విలేకరులతో మాట్లాడిన రాహుల్ గాంధీ, దేశంలో నెలకొన్న గ్యాస్, ఎల్పీజీ పరిస్థితిపై సభలో మాట్లాడేందుకు తాను ప్రయత్నించగా, తనకు అనుమతి లభించలేదని తెలిపారు. "సాధారణంగా సభలో మాట్లాడటానికి ఒక పద్ధతి ఉంటుంది. కానీ ఇప్పుడు కొత్త విధానం మొదలైనట్లుంది. నేను మాట్లాడాలనుకున్న అంశంపై ముందు మంత్రి నిర్ణయిస్తారు, ఆ తర్వాతే నేను మాట్లాడాలి. మళ్ళీ ఆ తర్వాత మంత్రి స్పందిస్తారు. ఈ కొత్త పద్ధతి ఆశ్చర్యంగా ఉంది" అంటూ ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ, "రాబోయే రోజుల్లో గ్యాస్, పెట్రోల్, అన్ని రకాల ఇంధనాలు పెద్ద సమస్యగా మారనున్నాయి. ఎందుకంటే మన ఇంధన భద్రత దెబ్బతింది. ప్రభుత్వ లోపభూయిష్ట విదేశాంగ విధానం ఈ సమస్యను సృష్టించింది. ఇప్పటికైనా ప్రభుత్వం, ప్రధాని మోదీ మేల్కొని సన్నాహాలు ప్రారంభించాలి. లేకపోతే కోట్లాది మంది ప్రజలు తీవ్రంగా ప్రభావితమవుతారు" అని స్పష్టం చేశారు.ఈ సమస్య కేవలం ఇరాన్ వంటి దేశాలు ఇంధన సరఫరాను అనుమతిస్తాయా లేదా అనేదాని కంటే చాలా పెద్దదని రాహుల్ అన్నారు. "మనం ఒక అస్థిరమైన కాలంలోకి అడుగుపెడుతున్నాం. భవిష్యత్తులో ఎలాంటి పరిస్థితులు ఎదురైనా మన ప్రజలు ఇబ్బంది పడకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది" అని తెలిపారు.తాను చేస్తున్నది రాజకీయ విమర్శ కాదని, రాబోయే పెను ప్రమాదం గురించి కేవలం హెచ్చరిస్తున్నానని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. "ఇది రాజకీయ ప్రకటన కాదు. నా కళ్లకు ఓ పెద్ద సమస్య కనిపిస్తోంది. ప్రపంచం మారుతోంది, దాని నిర్మాణం కూడా మారుతోంది. కాబట్టి మనం కూడా మన ఆలోచనా ధోరణిని మార్చుకోవాలి. స్పష్టతతో పనిచేయకపోతే, మారుతున్న ప్రపంచంలో భారత్‌ను 'కేంద్రంగా' నిలపకపోతే సమస్యలు తప్పవు" అని ఆయన పేర్కొన్నారు.

# పర్యాటకానికి పారిశ్రామిక హోదా.. అమరావతిలో క్రియేటివ్ సిటీ: సీఎం చంద్రబాబు

అమరావతి: జిల్లా కలెక్టర్ల రెండో రోజు సమావేశంలో సీఎం చంద్రబాబు రాష్ట్ర అభివృద్ధిపై కీలక దిశానిర్దేశం చేశారు. పర్యాటక రంగంలో పెట్టుబడులను ఆకర్షించడం, మౌలిక సదుపాయాల కల్పనలో అడ్డంకులను తొలగించడంపై ప్రధానంగా దృష్టి సారించారు. అభివృద్ధి ప్రణాళికలకు అటవీ శాఖ అధికారులు సహకరించడం లేదని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసిన సీఎం, వారి తీరు మారాలని స్పష్టమైన హెచ్చరికలు జారీ చేశారు.

**పర్యాటకానికి పెద్దపీట.. అమరావతిలో క్రియేటివ్ సిటీ**

ఏపీలో పర్యాటక రంగానికి అపార అవకాశాలు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సీఎం చంద్రబాబు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 50 వేల హోటల్ గదులను సిద్ధం చేయాలని, హోమ్ స్టేలను ప్రోత్సహించాలని లక్ష్యంగా నిర్దేశించారు. పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పిస్తున్నట్టు ఈ సందర్భంగా ప్రకటించారు. పాపికొండలు, సూర్యలంకను మరో గోవాలా, గండికోటను భారత్‌కే గ్రాండ్ కాన్యన్‌గా తీర్చిదిద్దుతామని తెలిపారు. తిమ్మమ్మ మర్రిమాను, కంభం చెరువు వంటి చారిత్రక ప్రదేశాల్లో మౌలిక వసతులు కల్పించి పర్యాటకులను ఆకర్షించాలని సూచించారు. కంటెంట్ క్రియేషన్‌ను ప్రోత్సహించేందుకు అమరావతిలో ఒక 'క్రియేటివ్ సిటీ'ని ఏర్పాటు చేస్తామని, ఏఐ, ఫిలిం, కంటెంట్ క్రియేషన్ పరిశ్రమలకు పెద్దపీట




వేస్తామని చంద్రబాబు ప్రకటించారు.

**అటవీ శాఖపై తీవ్ర అసంతృప్తి**

అభివృద్ధి పనులకు అటవీ శాఖ అధికారుల నుంచి ఎదురవుతున్న ఇబ్బందులపై ముఖ్యమంత్రి తీవ్రంగా స్పందించారు. "పోలీస్ డిపార్ట్‌మెంట్ పీపుల్ ఫ్రెండ్లీగా మారింది కానీ, ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ మారలేదు. నాలుగోసారి సీఎంగా చేస్తున్నా, గతంలో ఎన్నడూ లేనివిధంగా ఈసారి అటవీ శాఖపై ఫిర్యాదులు వస్తున్నాయి" అని అసంతృప్తి వ్యక్తం చేశారు. శ్రీశైలంలో భక్తులను అడ్డుకోవడం, బద్వేలులో ప్రాజెక్టులకు ఆటంకాలు కల్పించడం వంటి సంఘట నలను ప్రస్తావించారు. అటవీ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ల కిందే పనిచేయాలన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని, నిబంధనలకు లోబడి పర్యావరణహిత ప్రాజెక్టులకు సహకరించాలని ఆదేశించారు. గిరిజన ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు అడ్డుపడవద్దని స్పష్టం చేశారు.

**మౌలిక వసతులు, పరిశ్రమలే లక్ష్యం**

రాష్ట్రంలో పోర్టులు, ఎయిర్‌పోర్టులు, రైల్వే వంటి మౌలిక సదుపాయాల ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కలెక్టర్లకు సూచించారు. హిందూపురం వద్ద ఎలక్ట్రానిక్స్ సిటీ ఏర్పాటు చేసే ఆలోచన ఉందని వెల్లడించారు. స్టార్టప్‌లు, యువతలోని వినూత్న ఆలోచనలను ప్రోత్సహించేందుకు రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ను మరింత క్రియాశీలం చేయాలన్నారు. జిల్లాల్లో పెట్టుబడులు, ఉద్యోగాల కల్పన, తలసరి ఆదాయం పెంపుపై కలెక్టర్లు దృష్టి సారించాలని, వారి పనితీరును సమీక్షిస్తామని తెలిపారు. పరిశ్రమల ఏర్పాటును సులభతరం చేసేందుకు, 5 ఎకరాల వరకు ఏపీఐఐసీ భూ కేటాయింపుల అధికారాన్ని కలెక్టర్లకు ఇచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.


# వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం.. జగన్ భావోద్వేగం!



అమరావతి: 2021 మార్చి 12న ఆవిర్భవించిన వైసీపీ... 15 ఏళ్లు పూర్తి చేసుకుని 16వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వేడుకలు మిన్నంటాయి. ఈరోజు జరిగిన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల కార్యక్రమంలో పార్టీ అధినేత జగన్ వైసీపీ జెండాను ఆవిష్కరించి, కార్యకర్తలను ఉద్దేశించి ఉద్వేగభరిత ప్రసంగం చేశారు. పార్టీ భవిష్యత్తుపై పూర్తి విశ్వాసాన్ని వ్యక్తపరిచారు.నల్లకాల్వలో ఇచ్చిన మాట కోసమే ఈ పార్టీ పుట్టిందని జగన్ గుర్తుచేశారు. తాను ఇచ్చిన ఆ ఒక్క మాట రాష్ట్ర రాజకీయాల దశను, దిశను మార్చివేసిందని ఆయన అన్నారు. 2011 మార్చి 12న పార్టీ ఆవిర్భవించిందని... వైసీపీ అనేది కోట్లాది మంది ప్రజల సొత్తు అని, మొదటి నుంచి తాను కేవలం ప్రజలను, దేవుడిని మాత్రమే నమ్ముకున్నానని స్పష్టం చేశారు. రాజకీయాల్లో విలువలు, విశ్వసనీయతకు వైసీపీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందని చెప్పారు.వైసీపీ అభిమాని కాలర్ ఎగరేసేలా పార్టీ భవిష్యత్తు ఉంటుందని ఆయన కార్యకర్తల్లో ధైర్యం నింపారు. తనపై ప్రేమాభిమానాలు చూపిస్తున్న ప్రతి గుండెకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతూ ఆవిర్భావ దినోత్సవ శుభాకాంక్షలు అందజేశారు. మరోవైపు, రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ వైఎసీపీ శ్రేణులు ఈ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నాయి. 2011లో స్థాపించబడిన ఈ పార్టీ, 2019లో భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చి ఐదేళ్ల పాలన పూర్తి చేసుకున్న సంగతి తెలిసిందే.మరోవైపు, ఎక్స్ వేదికగా కూడా ఆయన భావోద్వేగపూరితమైన పోస్ట్ పెట్టారు. "నా ధైర్యం మీరే.. నా బలం మీరే. నాన్న గారి ఆశయ సాధన కోసం స్థాపించిన మన పార్టీని, నన్ను మీరు గుండెల్లో పెట్టుకున్నారు, భుజాలపై మోస్తున్నారు. కష్టకాలంలో వెనక్కి తగ్గకుండా పార్టీ కోసం నిలబడుతున్నారు. పార్టీపై నమ్మకం పెట్టుకుని, నాపై నమ్మకం ఉంచి పార్టీ కోసం నిలిచిన మీరే మన పార్టీకి అసలైన బలం.. నా బలం. మన పార్టీ ప్రస్థానం కేవలం ఒక రాజకీయ ప్రయాణం మాత్రమే కాదు. ఒక లక్ష్యంతో లక్షలాది మంది కార్యకర్తల కష్టం, నమ్మకం, త్యాగాలకు నిలువెత్తు సాక్ష్యం. వైసీపీ 16వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కార్యకర్తలు, అభిమానులు, నాయకులకు పేరు పేరునా శుభాకాంక్షలు" అని ట్వీట్ చేశారు.

# పెట్టుబడుల కోసం భూకేటాయింపులు సబబే

## వైసీపీ ఎంపీ పిల్‌పై హైకోర్టు కీలక వ్యాఖ్యలు




అమరావతి:ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానంపై రాష్ట్ర హైకోర్టు సానుకూల ధోరణి వ్యక్తం చేసింది. తక్కువ ధరకు భూములను కేటాయిస్తున్నారంటూ వైసీపీ ఎంపీ గురుమూర్తి దాఖలు చేసిన ప్రజా ప్రయోజన వ్యాజ్యంపై విచారణ చేపట్టిన ధర్మాసనం, రాష్ట్ర ప్రయోజనాల దృష్ట్యా కీలక వ్యాఖ్యలు చేసింది.రాష్ట్ర విభజన తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రధానంగా వ్యవసాయ ఆధారిత రాష్ట్రంగా మిగిలిపోయిందని ధర్మాసనం గుర్తుచేసింది. రాష్ట్రం ఆర్థికంగా బలోపేతం కావాలంటే భారీ స్థాయిలో పారిశ్రామికీకరణ జరగడం తప్పనిసరి అని స్పష్టం చేసింది. కంపెనీలకు రాయితీలు, భూమి కేటాయింపుల్లో ప్రోత్సాహ కాలు ఇవ్వకుండా పెట్టుబడులు ఎలా వస్తాయని కోర్టు ప్రశ్నించింది. మార్కెట్ ధరకే భూములిస్తే, కంపెనీలు తమకు అనుకూలమైన ఇతర ప్రాంతాలకు వెళ్లే ప్రమాదం ఉందని హెచ్చరించింది.భూకేటాయింపులను కేవలం ఒక అంశంగా చూడకూడదని, వాటి ద్వారా రానున్న రోజుల్లో వచ్చే ఉపాధి, అభివృద్ధిని పరిగణనలోకి తీసుకోవాలని సూచించింది. ప్రస్తుత ప్రభుత్వ పాలసీలతో మరో 200 ఏళ్ల పాటు రాష్ట్రానికి ప్రయోజనం ఉంటుందని అభిప్రాయపడింది. ప్రభుత్వ విధానాల వల్ల పెట్టుబడులు పెట్టలేకపోతున్నామని ఏ కంపెనీ కోర్టుకు రాలేదని, కేవలం ఒక రాజకీయ నేత మాత్రమే ఈ విధానాన్ని సవాల్ చేస్తూ కోర్టుకు వచ్చారని ధర్మాసనం వ్యాఖ్యానించింది. వేలం ద్వారా భూములిస్తే ఆశించిన ఫలితాలు రాకపోవచ్చని కోర్టు అంచనా వేసింది.హైకోర్టు వ్యాఖ్యలతో పారిశ్రామికవేత్తలకు భూముల కేటాయింపు విషయంలో ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలకు న్యాయపరంగా బలమైన మద్దతు లభించినట్లయింది.

# గల్ఫ్‌లో ఇరాన్ పంజా: అమెరికా నౌకపై క్షిపణి దాడి.. ఒకరి మృతి!

న్యూఢిల్లీ : గల్ఫ్ జలాల్లో ఉద్రిక్తతలు పతాక స్థాయికి చేరాయి. ఇరాన్ దళాలు జరిపిన భీకర దాడుల్లో అమెరికా యాజమాన్యంలోని ఒక వాణిజ్య నౌకతో పాటు మరో నౌక కూడా తీవ్రంగా దెబ్బతింది. క్షిపణులు నేరుగా నౌకను తాకడంతో ఒకరు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనతో గల్ఫ్ రీజియన్‌లో యుద్ధం మరింత ముదిరే సూచనలు కనిపిస్తున్నాయి.ఇరాన్ తన అత్యాధునిక డ్రోన్లు, క్షిపణులను ఈ దాడుల్లో ప్రయోగించినట్లు తెలుస్తోంది. సముద్ర మార్గం ద్వారా జరిగే అంతర్జాతీయ వాణిజ్యాన్ని దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ దాడులు జరుగుతున్నాయని రక్షణ రంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. అమెరికా నౌకపై దాడి జరగడం అగ్రరాజ్యానికి నేరుగా సవాల్ విసిరినట్లయింది.ఈ దాడుల నేపథ్యంలో గల్ఫ్ ఆఫ్ ఒమన్, పర్షియన్ గల్ఫ్ ప్రాంతాల్లో నౌకల రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. భద్రతా కారణాల దృష్ట్యా పలు నౌకలు తమ మార్గాలను మార్చుకుంటున్నాయి. అమెరికా తన నౌకాదళాన్ని



మరింత అప్రమత్తం చేయడంతో పశ్చిమాసియాలో ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియని యుద్ధ వాతావరణం నెలకొంది.

# ఇఫ్తార్ విందులు సరే... రంజాన్ తోఫా ఏది?: షర్మిల

అమరావతి: ప్రభుత్వం ఇచ్చే ఇఫ్తార్ విందులు బాగానే ఉన్నాయని, కానీ పేద ముస్లింలకు ఇస్తానన్న 'రంజాన్ తోఫా' సంగతేంటని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ముఖ్యమంత్రి చంద్రబాబును సూటిగా ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చిన వెంటనే 'చంద్రన్న తోఫా' ఇస్తామని చెప్పి, రెండేళ్లుగా ఎందుకు అమలు చేయడం లేదని ఆమె నిలదీశారు.ఈ సందర్భంగా షర్మిల సోషల్ మీడియాలో స్పందిస్తూ... "రూ.3 లక్షల కోట్ల బడ్జెట్ ఉన్న ప్రభుత్వానికి, 12 లక్షల పేద ముస్లిం కుటుంబాలకు తోఫా ఇవ్వడానికి అవసరమైన రూ.65 కోట్లు బరువయ్యాయా?" అని విమర్శించారు. గతంలో తోఫా ఇవ్వనందుకు జగన్‌కు ముస్లింలు బుద్ధి చెప్పారని, ఇప్పుడు మీకు ఎలా చెప్పాలో ఆలోచించాల్సి వస్తుందని వ్యాఖ్యానించారు.కూటమి ప్రభుత్వం చెబుతున్న మైనారిటీ సంక్షేమం అంతా బూటకమని షర్మిల ఆరోపించారు. "చంద్రబాబు ప్రధాని మోదీకి వణుకుతున్నారు. బీజేపీకి, ఆర్ఎస్ఎస్ భావజాలానికి ముఖ్యమంత్రి గులాంగిరీ చేస్తున్నారు. మైనారిటీలకు నిధులిస్తే తమ సంక్షేమం ఎక్కడ




ఆగిపోతుందోనని భయపడుతున్నారు" అని ఆమె తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. చంద్రబాబుకు మైనారిటీల అభివృద్ధిపై నిజంగా చిత్తశుద్ధి ఉంటే, తక్షణమే పేద ముస్లిం కుటుంబాలకు రంజాన్ తోఫాను పంపిణీ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.

# సీఎం చంద్రబాబు అభినందించడం పట్ల ఆనందం వ్యక్తం చేసిన మంత్రి కందుల దుర్గేశ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలోకి పెట్టుబడులను ఆకర్షించేందుకు తాను జరిపిన ముంబై పర్యటనను ముఖ్యమంత్రి చంద్రబాబు అభినందించడంపై రాష్ట్ర పర్యాటక, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కందుల దుర్గేశ్ ఆనందం వ్యక్తం చేశారు. సీఎం ప్రశంసలు తనలో మరింత ఉత్సాహాన్ని నింపాయని ఆయన తెలిపారు.ముంబయిలో జరిగిన ఐఏపీఐ ఎక్స్‌పోలో తాను పాల్గొని, రాష్ట్ర పర్యాటక పాలసీ, పెట్టుబడిదా రులకు అందిస్తున్న ప్రోత్సాహకాల గురించి వివరించినట్లు మంత్రి తెలిపారు. దీనికి అద్భుతమైన స్పందన వచ్చిందన్నారు. ప్రముఖ సంస్థ 'మోడ్రన్ మస్తీ ప్రైవేట్ లిమిటెడ్' విశాఖపట్నంలో రూ.100 కోట్ల పెట్టుబడితో ఒక భారీ అమ్యూజ్‌మెంట్ పార్క్ ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చినట్లు వెల్లడించారు.ఈ పర్యటనలోనే ఏఐ ఆధారిత సినిమా, స్కిల్ డెవలప్‌మెంట్ అవకాశాలపై యూరోస్ సంస్థ ప్రతినిధులతో ఫలప్రదమైన చర్చలు జరిపినట్లు



దుర్గేశ్ వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబా బు దిశానిర్దేశంతో అమరావతిలో 'క్రియేటివ్ సిటీ'ని ఏర్పాటు చేసి, రాష్ట్రంలో క్రియేటివ్ ఎకానమీకి కొత్త అవకాశాలు సృష్టిం చేం దుకు అన్ని రకాలుగా కృషి చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# ఎడిటోరియల్

## నితీశ్ నిష్క్రమణ సూచిస్తున్నదేమిటి?

రెండు దశాబ్దాల నాటి మాట. 2006 జనవరిలో హైదరాబాద్‌లోని బాలయోగి ఆడిటోరియంలో కనీవినీ ఎరుగని రీతిలో కాంగ్రెస్ పార్టీ ప్లీనరీ జరిగిం. ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, ఆయన సహచరుడు కేవీపీ రామచంద్రరావు రాత్రింబగళ్లు కష్టపడి ఈ ప్లీనరీని దిగ్విజయంగా నిర్వహించారు. కాంగ్రెస్ అధ్యక్షురాలు సోనియాగాంధీ హైదరాబాద్‌లో జరిగిన ఏర్పాట్లు చూసి పొంగిపోయారు. ఇక ఆ తర్వాత జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో కేవీపీకి రాజ్యసభ సీటు ఖాయమేనని ఊహాగానాలు వచ్చాయి. అభ్యర్థుల ఎంపిక సమీపిస్తున్న సమయంలో ఒక రోజు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి దిగ్విజయ్‌సింగ్‌ను అడిగినప్పుడు కేవీపీకే రాజ్యసభ సీటు వచ్చే అవకాశాలున్నాయని చెప్పారు. ఆ విషయం వార్తగా రాశాను. మరునాడు దిగ్విజయ్‌సింగ్‌ను మీడియా కలిసినప్పుడు 'కేవీపీకి రాజ్యసభ సీటు ఇస్తారని వార్త వచ్చిం కదా.. ఆయనకే ఇస్తున్నారా?' అని ఒక మిత్రుడు అడిగాడు. 'ఎవరు చెప్పారు మీకు.. ఇంతకీ కేవీపీ ఎవరు?' అని గ్విజయ్‌సింగ్ నవ్వుతూ అడిగారు. ఒక్క రోజులోనే కాంగ్రెస్ అధిష్ఠానం మూడ్ మారిపోయిం. వైఎస్ ప్రత్యర్థులు కొందరు ఢిల్లీలో అధిష్ఠానానికి లేనిపోనివి చెప్పి సోనియా మనసు మార్చేశారు. ఆ రోజుల్లో దాదాపు 16 రాష్ట్రాల్లో కాంగ్రెస్ అధికారంలో ఉండేది. ప్రతి చిన్న విషయానికీ వైఎస్ ఢిల్లీకి వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చేది. తన ఆత్మబంధువుకు రాజ్యసభ సీటు వచ్చేందుకు ఆయన మరో రెండేళ్లు వేచి ఉండాల్సి వచ్చిం.వైఎస్ నాటి పరిస్థితితో పోలిస్తే ప్రస్తుతం తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అత్యంత బలవంతుడనే చెప్పాలి. నాడు వైఎస్ తన కుడిభుజంకు రాజ్యసభ సీటు అడిగిన వెంటనే ఇప్పించలేకపోయారు కాని రేవంత్ వేం నరేందర్ రెడ్డికి సీటు ఇప్పించడంలో కృతకృత్యులు కాగలిగారు. కొన్ని దశాబ్దాల పాటు కాంగ్రెస్‌లో విశ్వాసపాత్రుడుగా ఉన్న వైఎస్ తన సోదరుడు వివేకానందరెడ్డిని రాజీనామా చేయించి తన కుమారుడు జగన్మోహన్‌రెడ్డికి కడప సీటు ఇప్పించాలనుకున్నా అధిష్టానం అందుకు ఒప్పుకోలేదు. కాంగ్రెస్ అధిష్ఠానాన్ని మెప్పించేలా చేసుకోవడానికి వైఎస్‌కు చాలా సంవత్సరాలు పట్టిం. ఆయన చనిపోయిన తర్వాత అధిష్టానం ఆయన కుమారుడిపై కేసులు పెట్టించేందుకు కూడా వెనుకాడలేదు. కాని రేవంత్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన నాలుగేళ్లలోపే పీసీసీ అధ్యక్షుడు కావడం, ఆ తర్వాత నాలుగేళ్లకే ముఖ్యమంత్రి కావడం, రాజ్యసభ సీటు విషయంలోనే కాదు, చాలా అంశాల్లో అధిష్ఠానం ఆయన మాటలకు తలొగ్గేలా చేసుకోవడం వెనుక విజయ రహస్యం ఏమిటి? తాజాగా జరిగిన రాజ్యసభ ఎన్నికల్లో తెలంగాణ నుంచి వేం నరేందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కావడానికి ఎంత రాజకీయ ప్రాముఖ్యత ఉన్నదో, హార్ ముఖ్యమంత్రి నితీశ్‌కుమార్ రాజ్యసభకు పోటీ చేయాలని తీసుకున్న నిర్ణయానికి కూడా అంతే ప్రాముఖ్యత ఉన్నదని చెప్పక తప్పదు. ఒకటి మారిన కాంగ్రెస్ అధికార సంస్కృతిని సూచిస్తే రెండవ పరిణామం దేశమంతటా విస్తరిస్తున్న బీజేపీ రాజకీయ అధిపత్య సంస్కృతిని ప్రతింస్తోం. బిహార్‌లో దాదాపు రెండు దశాబ్దాల పాటు ముఖ్యమంత్రిగా ఉన్న, ఎన్డీఏ కూటమి గెలుపులో కీలక పాత్ర పోషించిన నితీశ్‌కుమార్ సీఎం పదవిని వదులుకోవడంపై ఆ పార్టీ నేతలు ఇప్పటికీ దిగ్భ్రాంతి నుంచి తేరుకోలేదు. జనతాదళ్(యు) పార్టీ అంతర్గత సమావేశాల్లో పలువురు ఆయన నిర్ణయాన్ని ప్రశ్నించారు. నితీశ్‌కుమార్ 1 అన్నేమార్గ్ నివాసం బయట ఉన్న పార్టీ కార్యాలయాన్ని జేడీ(యూ) కార్యకర్తలు ధ్వంసం చేశారు. నితీశ్ రాజీనామా వెనుక అజ్ఞాత కుట్రదారులు ఉన్నారంటూ నినాదాలు చేశారు. నిన్నమొన్నటి వరకూ నితీశ్ కుమారుడు నిశాంత్ రాజకీయాల్లోకి వస్తారని ఎవరూ ఊహించలేదు. పైగా నితీశ్ పలు సందర్భాల్లో వారసత్వ రాజకీయాలను తీవ్రంగా విమర్శించారు. తన ఇష్టప్రకారమే రాజ్యసభకు రావాలనుకుంటున్నానని నితీశ్ ఎన్ని చెప్పినా ఆయన ముఖ్యమంత్రి పదవిని వదులుకోవడం సహజంగా జరిగిన పరిణామం కాదని ప్రస్తుతం దేశ రాజకీయాలు నడుస్తున్నతీరు గమనిస్తున్న ప్రతి ఒక్కరికీ అర్థమవుతోం. నిజానికి నితీశ్ పాట్నాను వదులుకుని ఢిల్లీకి రావడానికి అవసరమైన స్క్రిప్ట్ బీజేపీ ఎప్పటి నుంచో రచిస్తోందని తెలుస్తోం. ఫిబ్రవరి చివరి వారంలో హోంమంత్రి అమిత్ షా సీమాంచల్ ప్రాంతంలో మూడు రోజుల పాటు జరిగిన పర్యటనలో పార్టీ నేతలతో జరిపిన కీలక చర్చల తర్వాత ఈ మేరకు నిర్ణయం జరిగిందని, మధ్యవర్తుల ద్వారా నితీశ్‌తో సంప్రంపులు జరిపి తప్పుకోక తప్పదని తేల్చారని రాజకీయ కథనాలు వచ్చాయి. అయితే హిందీ బెల్ట్‌ను పూర్తిగా వశపరుచుకున్న భారతీయ జనతా పార్టీ బిహార్‌ను కూడా పూర్తిగా కైవశం చేసుకోవాలని ఎప్పటి నుంచో వ్యూహరచన చేస్తోం. బిహార్‌ను పూర్తిగా సైద్ధాంతికంగా స్వాధీనం చేసుకునేందుకు బీజేపీ పావులు కపినందువల్లే ఈ పరిణామం జరిగిందని, తద్వారా మొత్తం ఉత్తర భారతంలో అధికార రాజకీయాలను తన పట్టులోకి తీసుకు రాగలిగిందని అనేక మంది రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. 18శాతం ముస్లింలు, బంగ్లాదేశ్‌తో సరిహద్దు ఉన్న బిహార్‌ను హిందూత్వ, జాతీయవాదం విషయంలో ప్రయోగశాలగా మార్చాలని బీజేపీ భావించడంలో ఆశ్చర్యం లేదు. ఈ పరిణామం ఒక రకంగా రక్తరహిత తిరుగుబాటు అని అభివర్ణించినవారు కూడా ఉన్నారు. మండల్ రాజకీయాల మూలంగా బిహార్‌లో పెల్లుబుకిన సామాజిక శక్తుల్లో భాగంగా. సోషలిస్టు నేత కర్పూరీ ఠాకూర్ శిష్యులైన లాలూప్రసాద్ యాదవ్, నితీశ్‌కుమార్ తమను ఎవరూ విస్మరించలేని శక్తులుగా ప్రభవించారు. వెనుకబడిన వర్గాలకు ఒక గౌరవం కల్పించారు. ఆడ్వాణీ నిర్వహించిన రామ్ రథయాత్రను లాలూప్రసాద్ అడ్డుకున్న బిహార్‌లోనే బీజేపీ అధికారంలోకి రావడానికి చారిత్రక ప్రాధాన్యత ఉన్న. ఈ చారిత్రక ప్రాధాన్యతకు వీలుకల్పించిన నితీశ్‌కుమార్ బీజేపీ కోసం తన పదవిని వదులుకోవడం మొత్తం దేశంలో జరిగే కీలక పరిణామాలకు కూడా నాం కావవచ్చని విశ్లేషించేవారు కూడా ఉన్నారు. దేశంలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా 1988లో వీపీసింగ్ నాయకత్వంలో ఉద్భవించిన జనతాదళ్‌కు ఒక చరిత్ర ఉన్న. 1989లో తెలుగుదేశం భాగస్వామిగా ఉన్న నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వంలో అ కీలకపాత్ర పోషించిం. 1991లో అ మూడో అతిపెద్ద పార్టీగా అవతరించిం. పీవీ అనంతరం ఢిల్లీలో యునైటెడ్ ఫ్రంట్ సర్కార్‌లో కూడా జనతాదళ్‌దే కీలక భాగస్వామ్యం. ఆ తర్వాత అ ముక్కలు చెక్కలైనా ఒడిషాలో బిజూ జనతాదళ్, కర్ణాటకలో జనతాదళ్(ఎస్), బిహార్‌లో రాష్ట్రీయ జనతాదళ్, జనతాదళ్(యూ) రూపేణా అస్తిత్వం నిలుపుకుంది. కాని ఇప్పుడు బిహార్‌లో జనతాదళ్(యూ) అధికారాన్ని బీజేపీకి అప్పగించడం మొత్తం జనతాదళ్ చరిత్రకు అంతిమ ఘట్టంగా రాజకీయ పరిశీలకులు భావిస్తున్నారు. ఒడిషా, కర్ణాటకలో జనతాదళ్ వర్గాలు అస్తిత్వం కోల్పోయేందుకు బీజేపీ అవలంంచిన రాజకీయ వ్యూహాలు చరిత్ర పుటల్లో నమోదు అయ్యాయి. పాత జనతాదళ్‌లో భాగమైన లాలూప్రసాద్ యాదవ్ అవినీతి కేసుల్లో ఇరుక్కుని రాజకీయ విరమణ చేశారు. రాంవిలాస్ పాశ్వాన్ మరణించారు. నితీశ్ నేతృత్వంలోని జనతాదళ్(యూ) చరమఘట్టం ఇపుడే ప్రారంభమైంది. గత ఏడాది జరిగిన బిహార్ ఎన్నికలు పూర్తిగా నితీశ్ నాయకత్వంలోనే జరిగాయి. తొలుత నితీశ్‌ను ముఖ్యమంత్రి పదవికి అభ్యర్థిగా ప్రకటించేందుకు బీజేపీ వెనుకాడినప్పటికీ తర్వాత రాజీపడాల్సి వచ్చింది. 'పచ్చీస్ సే

# “బాపట్లను మరో గోవాగా చేస్తారా?”

## కలెక్టర్ ప్రణాళికపై సీఎం చంద్రబాబు ఆసక్తి...



రాయల్ జర్నలిజం (బాపట్ల) మార్చి 12 : బాపట్లలోని సూర్యలంక బీచ్‌ను గోవా తరహాలో అభివృద్ధి చేయడానికి సమగ్ర ప్రణాళిక రూపొందించామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో గురువారం జరిగిన కలెక్టర్ల సదస్సు రెండో రోజు సమావేశంలో సూర్యలంక బీచ్ అభివృద్ధిపై ప్రత్యేకంగా చర్చ జరిగింది.ఈ సందర్భంగా బీచ్ అభివృద్ధికి సంబంధించిన ప్రణాళిక నివేదికను జిల్లా కలెక్టర్ ముఖ్యమంత్రికి అందించారు. ప్రణాళికను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ (పీపీటీ) ద్వారా వివరించిన కలెక్టర్‌ను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించారు.బీచ్ షాక్స్ ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం తుది విధాన నిర్ణయం తీసుకుని ఆమోదం లభిస్తే సూర్యలంక బీచ్‌ను వేగంగా అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని కలెక్టర్ వినోద్ కుమార్ ముఖ్యమంత్రికి వివరించారు. ఇందుకోసం మూడు రోజుల పాటు అధికారుల బృందం గోవాలో పర్యటించి అక్కడి బీచ్ అభివృద్ధి విధానాలను అధ్యయనం చేసి సమగ్ర నివేదికను సిద్ధం చేసినట్లు తెలిపారు.ముఖ్యమంత్రి దృష్టికి ప్రణాళిక వివరాలను తీసుకువెళ్లిన సందర్భంగా “బాపట్లను మరో గోవా బీచ్‌గా తీర్చిదిద్దే నమ్మకం, ఆత్మవిశ్వాసం ఉందా?” అంటూ సీఎం కలెక్టర్‌ను ప్రశ్నించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.ముఖ్యమంత్రి విజన్ మేరకు సూర్యలంక బీచ్ అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక రూపొందించామని, దానివల్ల బాపట్ల బీచ్ పర్యాటకంగా పెద్ద ఎత్తున అభివృద్ధి చెందుతుందని కలెక్టర్ తెలిపారు. వర్షాకాలం రాకముందే నూతన విధానాన్ని అమల్లోకి తీసుకువస్తే మరింత ప్రయోజనం ఉంటుందని సూచించారు.నూతన విధానం అమల్లోకి వస్తే సూర్యలంక బీచ్‌కు ప్రాచుర్యం పెరిగి పర్యాటక రంగంలో కీలక కేంద్రంగా మారుతుందని, అక్టోబర్‌కు ముందే అభివృద్ధి ఫలితాలు కనిపిస్తాయని ముఖ్యమంత్రికి వివరించారు.బీచ్ అభివృద్ధి ప్రణాళికలో ఉన్న చిన్న చిన్న సాంకేతిక సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వ సహకారం కావాలని కలెక్టర్ కోరగా, అభివృద్ధి కోసం అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు.



# నియోజకవర్గ అభివృద్ధే ప్రధమ లక్ష్యం : ఎమ్మెల్యే ఎంఎం కొండయ్య



రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 12:
నియోజకవర్గ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని ఎమ్మెల్యే ఎంఎం. కొండయ్య తెలిపారు. గతంలో ఎన్నడూ లేని విధంగా నియోజకవర్గ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యధిక నిధులు కేటాయిస్తూ ప్రజల అవసరాలు, సమస్యలను గుర్తించి పరిష్కరిస్తోందన్నారు. చీరాల మున్సిపల్ కార్యాలయంలో గురువారం జరిగిన అత్యవసర కౌన్సిల్ సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి కార్యక్రమాల్లో ఎలాంటి కక్షలు, కార్పణ్యాలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో చర్చలు జరుపుకుంటూ ముందుకు సాగుతున్నామని తెలిపారు. కౌన్సిలర్ల పదవీకాలం ముగిసిన నేపథ్యంలో కమిటీగా ఏర్పడి ప్రజా సమస్యలను కలిసి పరిష్కరించుకుందామని సూచించారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. ముఖ్యంగా ఇళ్ల స్థలాలు, డ్రైనేజీ, త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా శాశ్వత పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఈ సమస్యలను ముఖ్యమంత్రి చంద్రబాబు, మున్సిపల్ శాఖ మంత్రి నారాయణ దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించారు. నియోజకవర్గ అభివృద్ధిపై పలు విషయాలను చర్చించారు. ఈ నేపథ్యంలో ముందుగా మున్సిపల్ చైర్మన్ మించాల సాంబశివరావు అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ సమావేశంలో 2026--27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన మున్సిపల్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రూ. 70 కోట్ల 66 లక్షల వ్యయంతో బడ్జెట్‌ను ప్రతిపాదించగా, అంచనా ఖర్చు రూ. 69 కోట్ల 72 లక్షలుగా పరిగణించారు. చైర్మన్ ప్రతిపాదనను వైస్ చైర్మన్ పొత్తూరి సుబ్బయ్య ఆమోదించారు.అనంతరం జరిగిన అత్యవసర కౌన్సిల్ సమావేశంలో అజెండాలోని మొత్తం 118 అంశాలను కౌన్సిల్ సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆమోదించారు. సమావేశంలో యువ నాయకులు మద్దులూరి అమర్నాథ్, మున్సిపల్ కమీషనర్, సిబ్బంది, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# పశు సంవర్ధక రైతులకు ప్రభుత్వం పథకాల ద్వారా పలు సబ్సిడీలు

## పశు సంరక్షణ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా.వి.శ్రీనివాస రావు

రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 12: ప్రభుత్వం పశు సంవర్ధక రైతులకు పలు సబ్సిడీ పథకాలను అమలు చేస్తుందని, ముఖ్యంగా పశుగ్రాస విత్తనాలను 75 శాతం సబ్సిడీతోను, పశువుల ఆహారాన్ని 50 శాతం సబ్సిడీతోను అందిస్తుందని పశు సంరక్షణ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డా.వి.శ్రీనివాస రావు అన్నారు.బాపట్ల వ్యవసాయ కళాశాల ఆర్థిక శాస్త్ర విభాగం పూండ్ల గ్రామంలో ఐ.సి.ఏ.ఆర్. ఎస్.సి. సబ్ ప్లాన్ సహకారంతో నిర్వహించిన ఎస్.సి.మహిళా సాధికారత అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పశువుల అత్యవసర చికిత్స కోసం 1962 అంబులెన్స్ సేవలు అందుబాటులో ఉన్నాయని, పశువు కిసాన్ కార్డు ద్వారా రైతులు రెండు లక్షల రూపాయల వరకు రుణాన్ని పొందవచ్చన్నారు. అంతేకాకుండా పశువుల బీమా పథకంలో రైతులు కేవలం 300 రూపాయలు చెల్లిస్తే ప్రభుత్వం 1700 రూపాయలు భరిస్తుందని తెలిపారు. అదేవిధంగా 97 శాతం ఆడ దూడలు పుట్టే ప్రత్యేక సీమెన్ సేవ అందుబాటులో ఉండగా రైతులు 500 రూపాయలు మాత్రమే చెల్లించవలసి ఉంటుందని, మిగిలిన మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందని వివరించారు. వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డా.ఎం.రాచెల్ దివ్య మాట్లాడుతూ పశు పోషణలో మహిళా రైతులు జన జీవనోపాధికి వెన్నెముకలని, సాధారణ పశువుల ఆహారం, గర్భస్థ పశువుల ఆహారం వేరువేరుగా ఉండాలని, గర్భస్థ పశువులను ప్రత్యేక జాగ్రత్తలతో చూసుకోవాలన్నారు. గర్భస్థ ఆవులు, ఎద్దులకు ఆహారంలో కాల్షియం ఉండేలా చూసుకోవాలన్నారు. ఆర్థికశాస్త్ర విభాగాధిపతి డా.కె.సుశీల రైతులందరూ ఏకమై ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్ ను ఏర్పాటుచేసుకోవాలని, పశు సంవర్ధకాన్ని వ్యాపార దృక్పథంతో చేపట్టి ఎక్కువ పశువులను పెంచడం ద్వారా రైతులు అధిక లాభాలను పొందవచ్చన్నారు. ఐ.సి.ఏ.ఆర్. ఎస్.సి.సబ్ ప్లాన్ కోఆర్డినేటర్ డా.బి.అపర్ణ స్వయం సహాయక సంఘాలను ఏర్పాటుచేయడం వలన పాల ఉత్పత్తి పెరుగుతుందని, ఇది గామీణ ఆర్థికాభివృద్ధికి



దోహదపడుతుందన్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా రైతులు సాధించిన విజయాలను, వారి విజయ గాథలను, వారు పొందిన పురస్కారాల గురించి ఆమె వివరించారు. పూండ్ల గ్రామం కూడా ఆ స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. పశు సంవర్ధక అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.కె.విజయ్ ప్రకాష్ పశు పోషణను ఆధారంగా చేసుకొని వ్యాపార స్టార్ట్ అప్ లను ఏర్పాటుచేసి ఆదాయాన్ని పెంపొందింపజేసుకొనే అవకాశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్.సి.మహిళలకు 5 లీటర్ల పాల క్యాన్ లను ఉచితంగా పంపిణీ చేసారు. పి.జి.విద్యార్థినులు పి.చరిష్మా, ఎం.గాయత్రి, గ్రామా పాడి పరిశ్రమ మహిళలు పలువురు పాల్గొన్నారు.

# నిరక్షరాస్యతను పారద్రోలాలి

రాయల్ జర్నలిజం (కర్లపాలెం), మార్చి 12
రాష్ట్రంలో నిరక్షరాస్యతను పారద్రోలి అక్షరాస్యులను చేసేందుకు ప్రభుత్వం అక్షరాంధ్ర కార్యక్రమమును ప్రవేశ పెట్టిందని ఎంపిడిఓ అద్దూరి శ్రీనివాసరావు అన్నారు. కర్లపాలెం మండల పరిషత్ కార్యాలయంలో యానిమేటర్లు,ఫీల్డ్ అసిస్టెంట్ లు,వెల్ఫేర్ అసిస్టెంట్ లకు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ మండలంలోని పలు గ్రామాల్లో అక్షరాంధ్ర కార్యక్రమంలో చదవడం రాయడం నేర్చుకొన్న 3489 మందికి ఈ నెల 15 వ తేదీన ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల లోపు గ్రామాలలోని సచివాలయాలలో పరీక్ష ఉంటుందన్నారు. అనంతరం సర్టిఫికెట్ పంపిణీ ఉంటుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వయోజన విద్య డివిజనల్ సూపర్వైజర్ కె. మనోరంజన్, ఏ పి ఓ




శ్యామ్,ఎపిఎం శ్రీనివాసరావు,రాఘవ ,యానిమేటర్లు, ఫీల్డ్ అసిస్టెంట్ లు,వెల్ఫేర్ అసిస్టెంట్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



రాయల్ జర్నలిజం (చీరాల), మార్చి 12:
వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు ఆధ్వర్యంలో గురువారం చీరాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చీరాల గడియార స్తంభం సెంటర్ నందు గల మాజీ సీఎం, మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి కాంస్య విగ్రహానికి వెంకటేష్ బాబు పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర దేవాంగ కార్పోరేషన్ మాజీ చైర్మన్ బీరక సురేంద్ర, మాజీ మున్సిపల్ వైస్ ఛైర్మన్ బొనిగల జైసన్ బాబు, యాతం మేరీ బాబు, వాసిమళ్ళ వాసు, గవిని శ్రీనివాసరావు, డా. ఐ. బాబూరావు, కావూరి రమణారెడ్డి, నియోజకవర్గంలోని వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సెయింటాన్స్‌లో స్కిల్ ఎక్సిలేటర్ ల్యాబ్ ప్రారంభం



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 12: ఐఐటి ముంబాయి, ఎడ్యుపిరమిడ్ షైన్ సహకారంతో స్థానిక సెయింట్ ఆన్స్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజి కాలేజీలో స్కిల్ ఎక్సిలేటర్ ల్యాబ్‌ను ముంబాయి ఐఐటి ట్రైనింగ్ మేనేజర్ రేణు సింగ్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రేణు సింగ్ మాట్లాడుతూ ప్రముఖ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలను పెంపొందించుకొనుటకు విద్యర్థులకు స్కిల్ ఎక్సిలేటర్ ల్యాబ్ ఎంతగానో తోత్పడుతుందని తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీష్ బాబు మాట్లాడుతూ ఈ ల్యాబ్ లో విద్యార్థులకు అవసరమైన స్పోకెన్ ఇంగ్లీష్ స్కిల్స్‌ను పెంపొందించుకొనుటకు కావలిసిన శిక్షణ అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ జె. కవిత కన్వీనర్‌గా వ్యవహరించారు. కార్యక్రమంలో అక్రిడిటేషన్స్ డైరక్టర్ డా. సి. సుబ్బారావు, అడ్మినిస్ట్రేషన్ డైరక్టర్ వనమా దొర నాగ సాయినాథ్, అడ్మినిస్ట్రేటివ్ మేనేజర్ ఆర్. వి. రమణమూర్తి , వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ఈనెల 17న చీరాలలో జాబ్ మేళా

## కరపత్రాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే కొండయ్య



రాయ్ల్ జర్నలిజం (చీరాల), మార్చి 12: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, చీరాల నియోజకవర్గ శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య సహకారంతో చీరాలలోని ఎన్ఆర్ అండ్ పీఎం హైస్కూలులో ఈనెల 17వ తేదీ మంగళవారం 21 బహుళజాతి కంపెనీలతో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిణి యం. మాధవి తెలియచేశారు. ఈ జాబ్ మేళాకు సంబంధించిన కరప్రాలను ఎమ్మెల్యే కొండయ్య గురువారం మున్సిపల్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ జాబ్ మేళాకు ఎస్.ఎస్.సి, ఇంటర్, ఐ టి ఐ , డిగ్రీ, డిప్లొమా, బి.టెక్, ఎం.బి.ఏ, పి.జి విభాగముల వరకు చదువుకున్న 18-35 సం.ల వయసు గల నిరుద్యోగ యువతీ యువకులు బయోడేటా లేదా రెస్యూమ్, ఎడ్యుకేషన్ సర్టిఫికేట్స్ జిరాక్స్, ఆధార్ నకలు, పాస్ పోర్ట్ ఫోటోతో నేరుగా ఇంటర్వ్యూకు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు 7981443777, 8555901198, 9100566581, 9949914337, టోల్ ఫ్రీ నంబర్ 9988853335 నంబర్లను సంప్రదించగలరన్నారు. కార్యక్రమంలో యువ నాయకులు అమర్నాథ్, మున్సిపల్ చైర్మన్ శ్రీనివాసరావు, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

# సరైన పత్రాలు లేని 34 అనుమానిత వాహనాలు సీజ్

**రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 12** నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా కార్డన్ అండ్ సెర్చ్‌లు నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ తెలిపారు. ఎస్పీ ఆదేశాల మేరకు చీరాల డీఎస్పీ ఎండి.మోయిన్ సూచనలతో బుధవారం సాయంత్రం చీరాల సబ్ డివిజన్ పరిధిలోని చీరాల 1 టౌన్, 2 టౌన్, రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీస్ అధికారులు, సిబ్బంది ఏకకాలంలో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని 34 అనుమానిత వాహనాలను పోలీస్ అధికారులు సీజ్ చేశారు. వాటిలో 28 ద్విచక్ర వాహనాలు, 6 ఆటోలు ఉన్నాయి. అనంతరం పోలీస్ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి స్థానిక ప్రజలకు, యువతకు మాదకద్రవ్యాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి వివరించారు. చీరాల వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దండుబాట స్వర్ణ గేటు పరిసర ప్రాంతాలలో సీఐ ఎస్. సుబ్బారావు ఆధ్వర్యంలో, ఎస్ఐ జీ. రాజ్యలక్ష్మి, స్టేషన్ సిబ్బంది కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. విస్తృతంగా నిర్వహించిన సోదాలలో సరైన ధ్రువపత్రాలు లేని 15 అనుమానిత వాహనాలను సీజ్ చేశారు. వీటిలో 12 ద్విచక్ర వాహనాలు, 3 ఆటోలు ఉన్నాయి. చీరాల 2 టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని హరీష్‌పేట, శృంగారపేట పరిసర ప్రాంతాలలో సీఐ బి. అశోక్ కుమార్ ఆధ్వర్యంలో, ఎస్ఐ వెంకటేశ్వరరావు, స్టేషన్ సిబ్బంది కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. సరైన ధ్రువపత్రాలు లేని 5 అనుమానిత వాహనాలను సీజ్ చేశారు. వీటిలో 4 ద్విచక్ర వాహనాలు, 1 ఆటో ఉంది.చీరాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఈపురుపాలెం గ్రామంలోని ఇందిరా నగర్ కాలనీ పరిసర ప్రాంతాలలో రూరల్ సీఐ పి. శేషగిరి ఆధ్వర్యంలో, ఎస్ఐ ఏ. చంద్రశేఖర్, స్టేషన్ సిబ్బంది కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించారు. విస్తృతంగా నిర్వహించిన సోదాలలో సరైన ధ్రువపత్రాలు లేని 14 అనుమానిత వాహనాలను సీజ్ చేశారు. వీటిలో 12 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు ఉన్నాయి. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ నేరాలను నియంత్రించి జిల్లాలో ప్రశాంతమైన వాతావరణం కల్పించే



ఉద్దేశంతో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు నిరంతరం నిర్వహిస్తామన్నారు. యువత గంజాయి వంటి మత్తు పదార్థాలకు బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తును అంధకారం చేసుకుంటున్నారన్నారు. జిల్లాను గంజాయి రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు అనేక చర్యలు చేపడుతున్నామని, మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి యువతలో చైతన్యం తీసుకువచ్చేందుకు విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి లక్ష్యసాధన వైపు అడుగులు వేస్తూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. గంజాయి వంటి మత్తు పదార్థాలను కట్టడి చేసేందుకు పోలీస్ శాఖ తీసుకుంటున్న చర్యలకు ప్రజలు, యువత పూర్తి సహకారం అందించినప్పుడే ఆశించిన ఫలితాలు సాధ్యమవుతాయన్నారు. జిల్లాలో ఎక్కడైనా గంజాయి క్రయవిక్రయాలు జరిగినా లేదా చట్టవ్యతిరేక అసాంఘిక కార్యకలాపాలు జరిగినా వెంటనే సంబంధిత పోలీస్ అధికారులకు లేదా టోల్ ఫ్రీ నెంబర్ 112కు కాల్ చేసి సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయని స్పష్టం చేశారు.

# చట్టబద్ధ బీసీ రిజర్వేషన్లతోనే ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు వెళ్లాలి

## బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు

రాయల్ జర్నలిజం (బాపట్ల), మార్చి 12:
రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వ ఎన్నికల వాగ్దానమైన బీసీల జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు చట్టబద్ధంగా అమలు జరిపే ముందే సమగ్రంగా కులగణన చేసి విద్య, ఉద్యోగాలలో మాదిరిగా ఏబిసిడిఈ వర్గీకరణ చేసిన తరువాతే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లాలని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బాపట్లలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో శంకరరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఎన్నికల వాగ్దానంగా ప్రకటించిన 33 శాతం చట్టసభలలో గాని, 34 శాతం స్థానిక సంస్థలు-నామినేటెడ్ పోస్టులు-నామినేషన్ వర్క్స లలో రిజర్వేషన్లు అమలు జరపాలన్నా ముందుగా కులగణన జరపాల్సి ఉందన్నారు. ఏ ఏ సామాజిక వర్గాలు ఎవరెంత మంది ఉన్నారో తెలియకుండా,ఎవరికని- ఎంతెంతని రిజర్వేషన్లు అమలు చేస్తారని వారు ప్రశ్నించారు. అందుకే ముందుగా కులగణనను సమగ్రంగా నిర్వహించాలన్నారు. ఆపై బీసీలకు కేటాయించే చట్టబద్ధ రిజర్వేషన్లను వర్గీకరించి, అన్ని కులాలకు సమన్యాయం జరిగేలా స్థానిక ఎన్నికలను నిర్వహించాలన్నారు. రాజ్యాంగ- న్యాయపర చిక్కులన్నింటినీ అధిగమించేలా రిజర్వేషన్లను చట్టబద్ధంగా అమలు పర్చాలన్నారు.మొత్తం ప్రక్రియను వెంటనే ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేసిన తరువాతే స్థానిక ఎన్నికలు నిర్వహించాలన్నారు. మరో ఎన్నికల వాగ్దానమైన బీసీలకు ప్రత్యేక రక్షణ చట్టాన్ని కూడా త్వరలో రూపొందించి అమలు జరపాలన్నారు. అనేక దశాబ్దాల పోరాట ఫలితంగా జాతీయస్థాయిలో జనగణనతో పాటే సమగ్ర కులగణనకు కేంద్ర ప్రభుత్వాన్ని ఒప్పించి విజయం సాధించామన్నారు. ఇంకా కేంద్రస్థాయిలో అపరిష్కృతంగా ఉన్న చట్టసభలలో ఓబీసీలకు రిజర్వేషన్లు, మహిళా రిజర్వేషన్లలో ఓబీసీ మహిళకు సబ్-కోటా, కేంద్రంలో ఓబీసీ మంత్రిత్వ శాఖ ఏర్పాటు,ఓబిసి సబ్ ప్లాన్ మేరకు బడ్జెట్లో నిధుల కేటాయింపులు చేయాలనే పలు డిమాండ్లపై పోరాటాలను ఉధృతం చేస్తా మన్నారు.ముందుగా జనగణనతో పాటు కులగణన చేసి, బీసీల జనాభా లెక్కలు తేల్చాలన్నారు. జనాభా దామాషా మేరకు బీసీలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు చట్టబద్ధంగా నిర్ధారించా



లన్నారు. అన్ని కులాలకు సమన్యాయం జరిగేలా సదరు రిజర్వేషన్లను ఏబిసిడిఈ లుగా వర్గీకరించాలన్నారు. అదే సమయంలో రిజర్వేషన్ల పైన సుప్రీంకోర్టు విధించిన 50 శాతం సీలింగు కూడా మన రాష్ట్రానికి వర్తించదని మరో చట్టం చేయాలన్నారు. కేంద్ర-రాష్ట్రాలలో తమరి డబుల్ ఇంజన్ సర్కారే ఉన్నందున అవసరం మేరకు పార్లమెంటు చే రాజ్యాంగ సవరణలైనా చేయించి, రాజ్యాంగం షెడ్యూల్-9 లో బిసి రిజర్వేషన్ల అంశాన్ని చేర్చి,సంపూర్ణ చట్టబద్ధత కల్పించి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చరితార్థులు కావాలని శంకరరావు ఆకాంక్షించారు. ఈ సమావేశంలో సంఘం బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎస్ పి రాజు, తెనాలి పట్టణ అధ్యక్షుడు వేముల కృష్ణ, యువజన నియోజకవర్గ అధ్యక్షుడు నర్రావుల సాంబశివరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి కంకణాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# పదిహేను వసంతాలు పూర్తి చేసుకున్న వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ



రాయల్ జర్నలిజం ( ఒంగోలు) మార్చి 12 : ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ కార్యాలయం లో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం లో పాల్గొని కేక్ కట్ చేస్తున్న దర్శి ఎం ఎల్ ఎ ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి , జిల్లా పరిషత్ ఛైర్మెన్ బూచేపల్లి వెంకాయమ్మ , ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రాహ్మనంద రెడ్డి , ఒంగోలు ఇంచార్జ్ చుండూరు రవి , మాజీ ఎమ్మెల్యే కె. ఆదెన్న గారు, రాష్ట్ర కార్యదర్శి బొట్ల రామారావు , మాజీ పీడీసీసీ బ్యాంక్ చైర్మన్లు మాదాసి వెంకయ్య , బన్ని , ఒంగోలు పట్టణ అధ్యక్షులు కటారి శంకర్ పాల్గొన్నారు

# ఔషధ మొక్కల నర్సరీని సందర్శించిన జిల్లా ఫారెస్ట్ అధికారి



రాయల్ జర్నలిజం (వేటపాలెం), మార్చి 12: మండలంలోని అక్కాయిపాలెం గ్రామ పంచాయతీ లక్ష్మీపురం గ్రామంలో ప్రొటెక్ట్ సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ ఔషధ, సుగంధ మొక్కల బోర్డు సౌజన్యంతో నిర్వహిస్తున్న ఔషధ మొక్కల నర్సరీని బాపట్ల జిల్లా ఫారెస్ట్ అధికారి ఎస్. రవిశంకర్ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా డిఎఫ్ఓ మాట్లాడుతూ ప్రతి ఇల్లు ఔషధ మొక్కలతో ఉండాలని, కుటుంబ సభ్యుల ఆరోగ్యం కోసం ఔషధ మొక్కల ఉపయోగాలను తెలుసుకొని విధిగా పెంచుకోవాలని తెలియపరచారు. ప్రతి రైతు తప్పనిసరిగా సేంద్రియ ఎరువుల్ని వాడాలని అన్నారు. అనంతరం ఎండాకాలంలో నర్సరీ నిర్వహణ మెలకువలను నిర్వాహకులకు వివరించారు. నర్సరీ సందర్శన సందర్భంగా ఒక మామిడి మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో చీరాల రేంజ్ ఫారెస్ట్ అధికారి హెచ్. జీవన్ కుమార్, వేటపాలెం ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ ఎం. విశాఖ బాబు, ప్రొటెక్టు సంస్థ కార్యదర్శి శవనం చంద్రరెడ్డి, అటవీ శాఖ సిబ్బంది, వాచ్ అండ్ వార్డు నాగురా, పెర్లమ్మ, ఏడుకొండలు, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వైసీపీ ఆవిర్భావ దినోత్సవం



రాయల్ జర్నలిజం (ఒంగోలు), మార్చి 12:వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం కార్యక్రమాన్ని ఒంగోలులో వైసీపీ నేతలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలోని ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ కార్యాలయంలో పార్టీ జెండా ఆవిష్కరణ చేసి దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పార్టీ విషయాలను ప్రస్తుతించారు. కార్యక్రమంలో ప్రకాశం జిల్లా వైస్సార్సీపీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి, జిల్లా పరిషత్ ఛైర్మెన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రాహ్మనందరెడ్డి, ఒంగోలు ఇంచార్జ్ చుండూరు రవి, ఒంగోలు నగర అధ్యక్షులు కటారి శంకర్, స్టేట్ జాయింట్ సెక్రటరీ దామరాజు క్రాంతికుమార్, మాజీ ఎమ్మెల్యే కె. ఆదెన్న, రాష్ట్ర కార్యదర్శి బొట్ల రామారావు, మాజీ పీడీసీసీ బ్యాంక్ చైర్మన్లు మాదాసి వెంకయ్య, బన్ని, పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# "గ్యాస్ వెంటనే ఇస్తాం" అంటూ బురిడీ..!

- నకిలీ వెబ్‌సైట్లతో సైబర్ మోసాలు ... జిల్లా ప్రజలకు ఎస్పీ ఉమామహేశ్వర్ హెచ్చరిక
- ఆన్‌లైన్‌లో గ్యాస్ బుకింగ్ కోసం వెతికే వారినే లక్ష్యంగా కొత్త తరహా మోసాలు - కృత్రిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు



రాయల్ జర్నలిజం (బాపట్ల) మార్చి 12 : గ్యాస్ బుకింగ్ పేరుతో జరుగుతున్న సరికొత్త సైబర్ మోసాల పట్ల బాపట్ల జిల్లా ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ సూచించారు. వంట గ్యాస్ సిలిండర్ల కొరత ఉందనే అపోహలను, ప్రజల్లో ఉన్న ఆందోళనను సైబర్ నేరగాళ్లు తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారని ఆయన గురువారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు.ప్రత్యేకంగా ఆన్‌లైన్‌లో గ్యాస్ బుకింగ్ కోసం వెతికే అమాయకులను లక్ష్యంగా చేసుకుని కొత్త తరహా మోసాలకు పాల్పడుతున్నారని ఎస్పీ వెల్లడించారు. తక్షణమే సిలిండర్ డెలివరీ చేస్తామని, అదనపు సిలిండర్లు కేటాయిస్తామని చెబుతూ సామాజిక మాధ్యమాల్లో నకిలీ ప్రకటనలు ఇస్తూ ప్రజలను బురిడీ కొట్టిస్తున్నారని వివరించారు.వాట్సాప్, ఎస్ఎంఎస్‌ల ద్వారా ఫేక్ వెబ్‌సైట్ లింకులు పంపిస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆయన హెచ్చరించారు. ఆన్‌లైన్‌లో ముందుగా డబ్బులు చెల్లిస్తే అత్యవసరంగా గ్యాస్ సరఫరా చేస్తామని నమ్మబలికే సందేశాలు వస్తే అవి సైబర్ మోసాలేనని ప్రజలు గ్రహించాలని సూచించారు. అనుమానాస్పద లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ క్లిక్ చేయకూడదని హెచ్చరించారు.గ్యాస్ సిలిండర్ బుకింగ్ లేదా ఆన్‌లైన్ చెల్లింపుల కోసం కేవలం గ్యాస్ కంపెనీల అధికారిక వెబ్‌సైట్లు లేదా మీ ప్రాంతంలోని అధీకృత గ్యాస్ ఏజెన్సీలను మాత్రమే సంప్రదించాలని ఎస్పీ స్పష్టం చేశారు. ఆకర్షణీయమైన ఆఫర్ల పేరుతో గుర్తుతెలియని వ్యక్తులకు బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటీపీ, యూపీఐ పిన్‌వంటి గోప్యమైన సమాచారాన్ని ఎట్టి పరిస్థితుల్లోనూ పంచుకోకూడదని సూచించారు.నకిలీ వెబ్‌సైట్లలో వ్యక్తిగత వివరాలు నమోదు చేస్తే బ్యాంక్ ఖాతాలు ఖాళీ అయ్యే ప్రమాదం ఉందని ఆయన హెచ్చరించారు. జిల్లాలో వంట గ్యాస్ నిల్వలపై తప్పుడు ప్రచారం చేస్తూ కృత్రిమ కొరత సృష్టించే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ఎవరైనా సైబర్ మోసాలకు గురైతే వెంటనే సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ 1930 కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని జిల్లా ప్రజలకు ఎస్పీ సూచించారు.!

# 'ఎన్నికల సమయంలో ఆత్మహత్య చేసుకోవాలనుకున్నా.. పిల్లలు గుర్తొచ్చి ఆగిపోయా': మాజీ మంత్రి



హైదరాబాద్: కష్టకాలంలో పార్టీ కోసం కష్టపడిన వారికి పదవులు దక్కితేనే ఆ పార్టీ పది కాలాల పాటు అధికారంలో ఉంటుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి అన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తనకు పార్టీ భీపాం ఇచ్చి తిరిగి వెనక్కి తీసుకున్నప్పుడు మానసికంగా ఆవేదనకు గురయ్యానని.. ఆ సమయంలో సూసైడ్ చేసుకోవాలని అనుకున్నట్లు తెలిపారు. అయితే తన కుటుంబం గుర్తొచ్చి నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నట్లు కీలక కామెంట్స్ చేశారు.తాను ఒకానొక సమయంలో ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ మంత్రి, రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు జి. చిన్నారెడ్డి అన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తనకు అటువంటి ఆలోచన వచ్చిందన్నారు. పిల్లలు గుర్తుకువచ్చి ఆత్మహత్య నిర్ణయాన్ని వెనక్కి తీసుకున్నానని కీలక వ్యాఖ్యలు చేశారు. వనపర్తి జిల్లాలోని పలు మండలాల్లో బుధవారం (మార్చి 11) కాంగ్రెస్ మండల కమిటీ కోసం ఏర్పాటు చేసిన సమావేశాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు.నేను కాంగ్రెస్ పార్టీ కోసం నిబద్ధతతో పనిచేశానని గుర్తు చేశారు. అయినా 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో తనకు పార్టీ వనపర్తి నియోజకవర్గ భీపాం ఇచ్చి తిరిగి వెనక్కి తీసుకుందన్నారు. ఆ సమయంలో ఆత్మహత్య చేసుకోవాలని అనుకున్నా.. పిల్లలు గుర్తుకురావడంతో మానుకున్నానని చెప్పారు. కష్టకాలంలో పనిచేసిన నిజమైన, నిఖార్సైన కార్యకర్తలకు పదవులు ఇచ్చినప్పుడే ఆ పార్టీ పదికాలాలపాటు అధికారంలో ఉంటుందని వెల్లడించారు. వనపర్తి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి, చిన్నారెడ్డి వర్గమని రెండు వర్గాలుండేవని అన్నారు. డీసీసీ అధ్యక్షుడిగా శివసేనారెడ్డి ఎన్నిక అయినప్పటి నుంచి నియోజవర్గంలో వర్గాల్లేవని.. అందరూ కాంగ్రెస్ వర్గమేనంటూ ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు.కాగా, జి. చిన్నారెడ్డి రాష్ట్ర యువజన కాంగ్రెస్ నేతగా 1985లో రాజకీయాల్లోకి వచ్చారు. ఆ ఏడాది వనపర్తి నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. అనంతరం 1989, 1999, 2004, 2014లో అదే నియోజకవర్గం నుంచి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. 2004లో వై.ఎస్. రాజశేఖర రెడ్డి మంత్రివర్గంలో గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రిగా పనిచేశారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో, 2021లో తెలంగాణ శాసనమండలికి జరిగిన ఎన్నికల్లో హైదరాబాద్-రంగారెడ్డి-మహబూబ్‌నగర్ జిల్లాల పట్ట భద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి ఓటమి పాలయ్యారు.టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ చైర్మన్‌గా ఉన్న ఆయన్ను 2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రకటించిన రెండో జాబితాలో వనపర్తి అభ్యర్థిగా ప్రకటించారు. ఆ తర్వాత రాజకీయ సమీకరణాలను దృష్టిలో ఉంచుకొని భీపాం వెనక్కి తీసుకున్నారు. కాంగ్రెస్ టికెట్ మేఘా రెడ్డికి దక్కగా.. ఆయన ఎమ్మెల్యేగా విజయం సాధించారు. అనంతరం 2024 ఫిబ్రవరి 24న తెలంగాణ ప్రణాళిక సంఘం ఉపాధ్యాక్షుడిగా జి. చిన్నారెడ్డిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# వైఎస్సార్ ఆశయాలే ప్రజా పాలనకు మార్గదర్శకం: పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో కోనా రఘుపతి

రాయల్ జర్నలిజం (బాపట్ల) మార్చి 12 : దివంగత మహానేత, మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి ప్రజల సంక్షేమాన్ని లక్ష్యంగా పెట్టుకొని అమలు చేసిన సంక్షేమ పథకాలు ఇప్పటికీ ప్రజల హృదయాల్లో నిలిచివున్నాయని మాజీ శాసనసభ ఉపసభాపతి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బాపట్ల నియోజకవర్గ సమన్వయకర్త కోనా రఘుపతి అన్నారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 16వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం స్థానిక పట్టణం 11వ వార్డు ఇండస్ట్రియల్ ఎస్టేట్ వద్ద ఉన్న దివంగత మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కోనా





రఘుపతి మాట్లాడుతూ ప్రజల కోసం అహర్నిశలు శ్రమించిన మహానేత వైఎస్సార్ సేవలను ఎప్పటికీ మరువలేమన్నారు. రైతులు, పేదలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమమే ఆయన రాజకీయాల లక్ష్యమని, ఆ ఆశయాలనే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ముందుకు తీసుకెళ్తోందని పేర్కొన్నారు.ప్రజల సంక్షేమం కోసం ఎన్నో చారిత్రాత్మక పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర అభివృద్ధికి విశేష కృషి చేసిన మహానేత వైఎస్సార్ సేవలను ఈ సందర్భంగా ఆయన స్మరించుకున్నారు. ప్రజల మన్ననలు పొందిన ఆ నాయకుడి స్ఫూర్తితోనే పార్టీ కార్యకర్తలు ప్రజాసేవలో ముందుండాలని పిలుపునిచ్చారు.పార్టీ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన సేవా కార్యక్రమాల్లో భాగంగా పేదలకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ ఎండల తీవ్రత.. పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, మళ్లీ 38 డిగ్రీలు



అమరావతి : ఏపీలో మరోసారి సూర్యుడి భగభగలు మొదలయ్యాయి. కొద్దిరోజుల పాటూ గ్యాప్ ఇచ్చినా.. మళ్లీ ఎండల తీవ్రత పెరిగింది. బుధవారం 37.7 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. పగటిపూట ఉష్ణోగ్రతలు మరోసారి 2 నుంచి 3 డిగ్రీలు ఎక్కువగా నమోదవుతాయని అంచనా వేస్తున్నారు. వేడిగాలుల తీవ్రత కూడా పెరుగుతంది అంటున్నారు,. ఇదిలా ఉంటే ఈ నెల 16, 17 తేదీల్లో వానలు కురిసే అవకాశం ఉంది అంటున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ఎండల తీవ్రత మళ్లీ పెరుగుతోంది.. కొద్ది రోజులుగా ప్రభాం కాస్త తగ్గినా, మళ్లీ ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయి. బుధవారం కర్నూలులో 37.7 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.. ఇది రాష్ట్రంలోనే అత్యధిక గరిష్ఠ ఉష్ణోగ్రత అని వాతావరణశాఖ తెలిపింది. కాకినాడ జిల్లా తుని, పశ్చిమగోదావరి జిల్లా నరసాపురం, కృష్ణా జిల్లా మచిలీపట్నం, ఎన్టీఆర్ జిల్లా నందిగామ, కృష్ణా జిల్లా గన్నవరం, అమరావతి, అనంతపురం, నంద్యాల, కడపలో ఉష్ణోగ్రతలు 36 డిగ్రీలు దాటిపోయింది. పలు జిల్లాల్లో సాధారణం కంటే 2 నుంచి 2.9 డిగ్రీలు పెరిగిందని చెబుతున్నారు.ఈ నెల 14 తర్వాత ఉష్ణోగ్రతలు 2 నుంచి 3 డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని.. మూడు రోజుల పాటు కొనసాగుతుంది అంటున్నారు. అయితే ఈ నెల 16, 17న రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. మొన్నటి వరకు వాతావరణంలో కాస్త మార్పులు కనిపించాయి. ఉపరితల ద్రోణి కారణంగా కొన్నిచోట్లు తేలికపాటి వానలు పడ్డాయి. దీంతో పగటి ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీలు తక్కువగా నమోదయ్యింది. అయితే మళ్లీ ఎండల తీవ్రత పెరగడంతో జనాలు ఆందోళనలో ఉన్నారు.రాష్ట్రంలో ఎండలు, వడగాల్పుల తీవ్రత పెరిగే అవకాశం ఉందనే అంచనాలతో ప్రభుత్వం అలర్ట్ అయ్యింది. ఏపీ రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి వంగలపూడి అనిత కీలక సమీక్ష నిర్వహించారు. హీట్ వేవ్ యాక్షన్ ప్లాన్ 2026 పేరుతో కొన్ని మార్గదర్శకాలను రూపొందించారు. ఈ ఏడాది సెంట్రల్ ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో ఎండల తీవ్రత విపరీతంగా ఉండబోతోందని ఏపీఎస్‌డీఎంఏ ఎండీ ప్రఖర్ జైన్ అన్నారు. సాధారణం కంటే చాలా ఎక్కువ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని.. వేడిగాలుల తీవ్రత పెరుగుతుందన్నారు.అన్నిశాఖలు సమన్వంతో పనిచేయాలని మంత్రి అనిత అధికారులకు సూచించారు. ఒకవేళ ఎవరైనా వడదెబ్బ బారిన పడితే వారికి వెంటనే మెరుగైన వైద్యం అందించాలన్నారు. ఆస్పత్రుల్లో అవసరమైన ఏర్పాట్లు చేయాలని.. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అవసరమైన మందులను అందుబాటులోకి ఉంచుకోవాలన్నారు. అలాగే అంబులెన్సులను ఎప్పుడూ సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నపిల్లలు, దినసరి కూలీలు, భవన నిర్మాణ కార్మికులు జాగ్రత్తగా ఉండాలన్నారు. రాష్ట్రంలో బస్టాండ్లు, ప్రధాన కూడళ్లు, జనసంచారం ఎక్కువగా ఉండేచోట చలివేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. సామాజిక సేవా సంస్థల సాయంతో ఉచితంగా మంచినీరు, మజ్జిగ పంపిణీ చేసేలా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. మొత్తానికి ఈ ఏడాది ఎండల తీవ్రత కాస్త గట్టిగానే ఉండే అవకాశం ఉందంటున్నారు.. ప్రజలు కూడా జాగ్రత్తగా ఉండాలని సూచిస్తున్నారు.

# ఏలూరు: భర్తను బెదిరిద్దామని కూల్‌డ్రింక్ బాటిల్‌లో పురుగులమందు దాచిన భార్య.. అనుకోకుండా తాగి చిన్నారి మృతి



అమరావతి :ఏలూరు జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. బుట్టాయిగూడెం మండలంలో అంతర్వేదిగూడెంలో కూల్ డ్రింక్ అనుకుని పురుగులమందు తాగి ఐదేళ్ల చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. అంతర్వేదిగూడెనికి చెందిన ఐదేళ్ల రితిక శ్రీ అనే బాలిక తల్లిదండ్రులు నిత్యం గొడవలు పడుతూ ఉండేవారు. ఈ క్రమంలోనే బాలిక తల్లి తన భర్తను బెదిరించేందుకు కూల్ డ్రింక్ సీసాలో పురుగులమందు దాచిపెట్టుకుంది. అయితే ఈ విషయం గురించి తెలియని చిన్నారి రితిక శ్రీ.. కూల్ డ్రింక్ అనుకుని దానిని తాగేసింది. దీంతో అపస్మారక స్థితిలోకి చేరుకోగా.. తల్లిదండ్రులు బుట్టాయిగూడెం ఆస్పత్రికి తరలించారు. అయితే ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చిన్నారి కన్నుమూసింది.ఇద్దరు దంపతుల మధ్యన విభేదాలు.. ఓ అమాయకపు చిన్నారి ప్రాణాన్ని బలి తీసుకున్నాయి. భర్తను బెదిరిద్దామని ఓ ఇల్లాలు చేసిన ప్రయత్నం.. తన కడుపుకోతకు కారణమైంది.ఈ ఘటన ఏలూరు జిల్లా బుట్టాయిగూడెం మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు వెల్లడించిన వివరాల మేరకు బుట్టాయగూడెం మండలంలోని మర్రిగూడేనికి చెందిన నాగేంద్రబాబు అనే వ్యక్తికి.. అంతర్వేదిగూడేనికి చెందిన కుమారి అనే యువతికి ఎనిమిది సంవత్సరాల క్రితం పెళ్లి జరిగింది. వీరికి ఒక కొడుకు, కుమార్తె ఉన్నారు. ఈ దంపతులు ఇద్దరూ పిల్లలతో కలిసి అంతర్వేదిగూడెంలో నివశిస్తున్నారు. అయితే గత కొంతకాలంగా నాగేంద్రబాబు, కుమారి దంపతుల మధ్య గొడవలు జరుగుతున్నాయి.ఈ క్రమంలోనే భర్తను భయపెడదామనే ఉద్దేశంతో కుమారి పొగాకు తోటకు చల్లే పురుగులమందును.. కూల్ డ్రింక్ సీసాలో తెచ్చుకుని ఇంటి వద్ద కంచెకు తగిలించింది. అయితే ఐదేళ్ల రితిక.. బాటిల్?లో ఉన్నది కూల్ డ్రింక్ అనుకుని పొరబాటుపడి.. మంగళవారం రోజున బాటిల్?లో ఉన్న పురుగులమందు తాగేసింది. ఆ తర్వాత చిన్నారి నొప్పితో విలవిల్లాడుతూ ఉండటం గమనించిన రితిక కుటుంబసభ్యులు వెంటనే బుట్టాయిగూడెం ఆస్పత్రికి తరలించారు. బుట్టాయిగూడెం ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చిన్నారి రితిక శ్రీ.. బుధవారం రోజున ప్రాణాలు కోల్పోయింది. ఈ నేపథ్యంలో చిన్నారి తండ్రి నాగేంద్రబాబు ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఇంటి నుంచి బయటకు వెళ్లిన యువకుడు నాలుగు రోజుల అనంతరం కాలువలో శవమై తేలిన ఘటన.. ఏలూరు జిల్లాలో చోటుచేసుకుంది. పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లి గూడెం యాగర్లపల్లికి చెందిన లక్ష్మణ్ అనే 23 ఏళ్ల యువకుడు.. మార్చి 6న ఇంటి నుంచి వెలుపలికి వచ్చాడు. అయితే ఆ తర్వాత ఎంతకీ ఇంటికి రాకపోవడంతో అతని తల్లిదండ్రులు అతని ఆచూకీ కోసం గాలిస్తూనే ఉన్నారు. ఈ క్రమంలోనే ఏలూరు జిల్లా ఉంగుటూరు మండలంలోని నాచుగుంట వద్ద ఏలూరు కాలువలో అతని శవం మంగళవారం రోజున కనిపించింది. పోలీసులు లక్ష్మణ్ మృతదేహాన్ని తాడేపల్లిగూడెం ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNALISM

# టీటీడీ మాస్టర్ ప్లాన్.. కొత్తగా మరో కమాండ్ కంట్రోల్ సెంటర్.. రూ.10.75 కోట్లతో ఏర్పాటు

అమరావతి : టీటీడీ భక్తుల భద్రత, ఆస్తుల పరిరక్షణ, నిఘా వ్యవస్థపై ఫోకస్ పెట్టింది. దేశవ్యాప్తంగా టీటీడీకి అనుబంధంగా ఉన్న ఆలయాలు, ఇతర సంస్థల పర్యవేక్షణ కోసం కొత్తగా కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. తిరుపతిలోని పరిపాలనా భవనం ఆవరణలో ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు. మొత్తం రూ.10.75 కోట్ల అంచనా వ్యయంతో మూడు అంతస్తుల్లో ఈ భవనాన్ని నిర్మించనున్నారు.టీటీడీ తిరుమలలో ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. తాజాగా మరో కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని టీటీడీ నిర్ణయించింది. దేశవ్యాప్తంగా ఉన్న టీటీడీ ఆలయాలు, సత్రాలు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, కల్యాణ మండపాల భద్రతను పర్యవేక్షించేందుకు, భక్తుల భద్రత, నిఘా కోసం రూ.10.75 కోట్ల అంచనా వ్యయంతో కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయాలని పాలకమండలి సమావేశంలో నిర్ణయించారు. తిరుపతిలోని అడ్మినిస్ట్రేటివ్ బిల్డింగ్ ఆవరణలో ఈ సెంటర్‌ను ఏర్పాటు చేయనున్నారు.తిరుమల మినహా దేశవ్యాప్తంగా ఉన్న అన్ని ఆలయాలతో పాటుగా ఇతర సంస్థలు, సత్రాలు, కళ్యాణ మండపాల దగ్గర సీసీ కెమెరాలు ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు కనెక్ట్ చేస్తారు. ఇక్కడి నుంచి భద్రతాపరమైన అంశాలపై రియల్ టైమ్ రివ్యూ ఉంటుంది. తిరుపతిలోని టీటీడీ అడ్మినిస్ట్రేటివ్ భవనంలో డేటా సెంటర్ ఉంది.. దానికి పశ్చిమవైపు ఉన్న ఖాళీ స్థలంలో మూడు అంతస్తుల్లో ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నారు. ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ రాబోయే రోజుల్లో చాలా కీలకంగా మారుతుందంటున్నారు.ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్ మొదటి అంతస్తులో సర్వర్ రూమ్‌తో పాటుగా యూపీఎస్



రూమ్, స్టోర్‌లు ఏర్పాటు చేస్తారు. రెండో అంతస్తులో టీటీడీ ఆలయాల కమాండ్ కంట్రోల్ సెంటర్ ఉంటుంది. మూడో అంతస్తులో టీటీడీ విద్యా సంస్థలు, సోషల్ మీడియా వంటి విభాగాల కమాండ్ కంట్రోల్ కోసం కేటాయిస్తారు. ప్రస్తుతానికి రూ.10.75 కోట్ల అంచనాతో టెండర్లు పిలవనున్నారు. భవన నిర్మాణానికి, మౌలి వసతులకు కలిపి రూ.6.15 కోట్లు అవుతుందని అంచనా వేస్తున్నారు. ఏసీ సౌకర్యం కోసం రూ.2.30 కోట్లు, యూపీఎస్, బ్యాటరీలకు: రూ.1.30 కోట్లు అవుతుందని భావిస్తున్నారు. త్వరలోనే డీపీఆర్ రెడీ చేసి టెండర్లను పిలిచే అవకాశం ఉంది.తిరుమలలో ఇప్పటికే ఏఐ ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశారు. గతేడాది సెప్టెంబర్‌లో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ సెంటర్‌న ప్రారంభించారు. తిరుమల శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తుల ఇబ్బందులకు చెక్ పెట్టేలా వైకుంఠం-1 కాంప్లెక్స్‌లో దీనిని ఏర్పాటు చేశారు. ఈ సెంటర్ ద్వారా భక్తుల రద్దీ నియంత్రణ, వసతి, భద్రతను పర్యవేక్షిస్తారు. ఈ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను దాతల సహకారంతో ఏర్పాటు చేశారు.

# ఏపీలో ఉద్యోగులకు శుభవార్త.. 2 నెలల పితృత్వ సెలవు, వెల్‌నెస్ లీవ్ పేరుతో 15 రోజులు సెలవు





అమరావతి : అమరావతిలో జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో ఉద్యోగులకు తీపికబురు చెప్పారు. మూడో సంతానం నుంచి 2నెలల పితృత్వ సెలవు మంజూరు చేస్తారు. అంతేకాదు రిటైరయ్యే రెండేళ్ల ముందు ఉద్యోగులకు వెల్‌నెస్ లీవ్ కూడా ఇస్తారు. పీపీపీ పద్ధతిలో ఐవీఎఫ్, ఫెర్టిలిటీ కేంద్రాలు ఏర్పాటు చేసి.. రాయితీలతో సేవలు అందిస్తారు. ఈ మేరకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమ కోసం కీలక నిర్ణయం తీసుకుంది. పిల్లల సంరక్షణలో తల్లిదండ్రుల సమాన భాగస్వామ్యం, ఉద్యోగాలు చేసే మహిళల ఇబ్బందులు తొలగించే దిశగా సరికొత్త ఆలోచన చేసింది. ఉద్యోగులకు మూడో సంతానం నుంచి రెండు నెలల పితృత్వ సెలవులు ప్రయోగాత్మకంగా ఇవ్వనుంది. ఈ మేరకు అమరావతిలో జరిగిన కలెక్టర్ల సదస్సులో వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమశాఖ కార్యదర్శి సౌరభ్ గౌర్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జనాభా వృద్ధిరేటు తగ్గుతోందని.. ఈ పరిస్థితిలో మార్పు తెచ్చేందుకు కొన్ని కార్యక్రమాలను అమలు చేయబోతున్నట్లు తెలిపారు.మహిళా ఉద్యోగులు ఉన్న సంస్థల్లో చైల్డ్ కేర్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నారు. 50 మందికి పైగా మహిళా ఉద్యోగులున్న చోట వీటిని ప్లాన్ చేయనున్నారు. మహిళల కోసం పింక్ టాయిలెట్లు, షీ క్యాబ్స్ సేవలు మరింత అందుబాటులోకి తీసుకురానున్నారు. అలాగే ఏపీ ప్రభుత్వం 23 వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్ మంజూరు చేసింది. విశాఖపట్నంలో మూడు వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్స్‌ను కూడా నిర్మిస్తోంది.. వీటి కోసం రూ.172 కోట్లు ఖర్చు చేస్తోంది. రాబోయే రోజుల్లో లక్ష పట్టణ జనాభాకు కనీసం ఒక ఉమెన్స్ హాస్టల్ ఉండాలంటున్నారు. ప్రజల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టి ప్రతి నాలుగో శనివారం ఆరోగ్య ఆంధ్ర ప్రజా వేదిక నిర్వహిస్తారు. ప్రతి కుటుంబానికి సమగ్ర ఆరోగ్య బీమా, సంజీవనిని అమలు చేస్తున్నారు.అలాగే రాష్ట్రంలో సంతాన లేమికి రాయితీ వైద్యం అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సంతానపరంగా ఇబ్బందిపడుతున్న దంపతులకు ఐవీఎఫ్ సేవలకు రాయితీ అందిస్తారు. రాష్ట్రంలో రెండో సంతానం నుంచి రూ.25 వేల ప్రోత్సాహం కూడా అందించనున్నారు. అంతేకాదు ఏపీ ప్రభుత్వం సీ సెక్షన్ ప్రసవాలను తగ్గించాలని భావిస్తోంది. ప్రస్తుతం 67.5శాతం ఉండగా.. దానిని 40శాతం కంటే తగ్గించాలని టార్గెట్ పెట్టుకున్నారు. 50 వేల మంది ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణకు రెండేళ్ల ముందు వెల్‌నెస్ లీవ్ పేరుతో రూ.50 వేల వరకు ఆరోగ్య ప్రయోజనం చేకూర్చనున్నారు. వీరికి 15 రోజుల పాటూ సెలవు కూడా మంజూరు చేయనున్నారు. ఈ విరామ సమయంలో వారు పరీక్షలు చేయించుకుని ఆరోగ్యాన్ని చూసుకునేందుకు అవకాశం ఉంటుంది.

# ఏపీ ప్రజల కోసం స్మార్ట్ కార్డు.. ఎన్నో ప్రయోజనాలు, జస్ట్ స్కాన్ చేస్తే చాలు

అమరావతి :ఏపీ ప్రభుత్వం ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలు చేయాలని ప్లాన్ చేసింది. సంక్షేమ పథకాలు, పౌర సేవల్ని ప్రతీ కుటుంబం ఒక యూనిట్‌గా తీసుకుని.. ప్రభుత్వ శాఖల వద్ద ఉన్న సమాచారాన్ని క్రోడీకరించి పర్యవేక్షించనుంది. దీని కోసం ఫ్యామిలి కార్డుల్ని జారీ చేయనుంది. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశాలతో అధికారులు కసరత్తు చేస్తున్నారు. కలెక్టర్ల సదస్సులో ఈ ఫ్యామిలీ కార్డుపై చర్చ జరిగింది.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే రోజుల్లో పౌర సేవల్ని త్వరగా అందించేందుకు, సంక్షేమ పథకాల అమలుకు ఫ్యామిలీ కార్డు (ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్) విధానం అమలు చేయనున్నారు. అమరావతిలో నిర్వహిస్తున్న కలెక్టర్ల సదస్సులో త్వరలోనే ఫ్యామిలీ కార్డు (స్మార్ట్ కార్డ్) విధానం తీసుకొస్తున్నామన్నారు ప్రణాళిక శాఖ ముఖ్య కార్యదర్శి పీయూష్‌కుమార్. ఈ కార్డుతో సంక్షేమ పథకాలను అనుసంధానం చేస్తారని.. ఈ మేరకు క్షేత్రస్థాయిలో సర్వే నిర్వహిస్తున్నట్లు చెప్పుకొచ్చారు. ఈ కార్డుతో సూపర్ సిక్స్ పథకాలను కనెక్ట్ చేస్తామంటున్నారు. అలాగే రాష్ట్రంలో 20 లక్షల బంగారు కుటుంబాలను మార్గదర్శకులకు అనుసంధానం చేశామన్నారు పీయూష్ కుమార్.ఏపీ ప్రభుత్వం ప్రతి కుటుంబం ఒక యూనిట్‌గా ఫ్యామిలీ బెనిఫిట్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ (ఎఫ్‌బీఎంఎస్)ను తీసుకొస్తోంది.. ఫ్యామిలీ స్మార్ట్ కార్డును జారీ చేయాలని నిర్ణయించింది. ఈ కార్డులో 26 అంశాలతో (ఫ్యామిలీ ఐడీ, ఆధార్ నెంబర్, రైస్ కార్డ్ ఐడీ, విద్యార్హతలు, వృత్తి, మొబైల్ నంబర్, చిరునామా, వ్యవసాయ భూమి, అర్బన్-రూరల్ ప్రాపర్టీ వంటి వివరాలు) డేటాబేస్ రూపొందించనున్నారు. ఇప్పటికే 82 శాతం సమాచారం ఉండగా.. ఏప్రిల్ 30 నాటికి 90 శాతం డేటా బేస్ సిద్ధం చేస్తామంటున్నారు. రాష్ట్రంలో ప్రతీ కుటుంబానికి ఫ్యామిలీ కార్డు అందించేలా ప్లాన్ చేశారు అధికారులు. ఈ ఫ్యామిలీ కార్డును క్యూఆర్ కోడ్‌తో రూపొందించనున్నారు. క్యూఆర్ కోడ్ స్కాన్ చేసిన ఆ కుటుంబానికి సంబంధించిన సమాచారం తెలుస్తుంది.. కుటుంబానికి సంబంధించిన పత్రాలను తీసుకెళ్లాల్సిన అవసరం ఉండదు అంటున్నారు.ఏపీ ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలనలో భాగంగా ఈ ఫ్యామిలీ కార్డు ద్వారా అర్హులైన వారందరికీ పథకాలు అందించేందుకు, పౌర సేవలు కూడా సులభతరం చేసేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో కొన్ని పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో ఎదురవుతున్న ఇబ్బందులు కూడా ఈ విధానం ద్వారా పరిష్కారం అవుతాయి అంటున్నారు. అంతేకాదు పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో స్వర్ణాంధ్ర విజన్ యూనిట్ ద్వారా కుటుంబ వివరాలు ఎప్పటికప్పుడు అప్‌డేట్ అయ్యేలా ప్లాన్ చేస్తారు. ఈ ఒక్క కార్డు ద్వారానే అన్ని వివరాలూ తెలిసేలా ప్రభుత్వం రూపొందించింది.

# టీడీపీలో చంద్రబాబు కూడా సామాన్య కార్యకర్తే.. కడపల్లెలో కుటుంబ సాధికార సారథిగా బాధ్యతలు

అమరావతి : టీడీపీ రాష్ట్రవ్యాప్తంగా కుటుంబ సాధికార సారథుల్ని నియమించిన సంగతి తెలిసిందే. 2023లో చంద్రబాబు వీరిని నియమిస్తున్నట్లు ప్రకటించారు. అయితే చంద్రబాబు కూడా సామాన్య కార్యకర్తలా కుటుంబ సాధికార సారథి బాధ్యతల్ని తీసుకున్నారు. ఆయన పేరును కుటుంబ సాధికార సారథిగా.. చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం కడపల్లె పంచాయతీలో నమోదు చేశారు. ఆయనకు మొత్తం 60 కుటుంబాల బాధ్యతల్ని అప్పగించారు.ఆంధ్రప్రదేశ్‌లో అధికార పార్టీ టీడీపీ కుటుంబ సాధికార సారథుల పేరుతో సరికొత్త వ్యవస్థను తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. ప్రతి 30 కుటుంబాలకు ఒక సాధికార సారథిగా పార్టీ కార్యకర్తల్ని నియమించారు. ప్రతి నియోజకవర్గంలో కుటుంబ సాధికార సారథి వ్యవస్థను నియమించారు. ప్రతి కుటుంబానికి న్యాయం చేసేలా ఈ వ్యవస్థ పనిచేస్తుంది. అయితే ఆసక్తికరంగా ముఖ్యమంత్రి చంద్రబాబు పేరు కూడా కుటుంబ సాధికార సారథిగా నమోదయ్యింది. చంద్రబాబు పేరును చిత్తూరు జిల్లా కుప్పం నియోజకవర్గం శాంతిపురం మండలం కడపల్లె పంచాయతీలో నమోదు చేయడం విశేషం. కడపల్లె పంచాయతీలో చంద్రబాబు కూడా సాధారణ కార్యకర్తలా టీడీపీ కుటుంబ సాధికార సారథిగా బాధ్యతల్లో ఉన్నారన్నమాట.ముఖ్యమంత్రి చంద్రబాబు కుప్పం నియోజకవర్గంలోని కడపల్లె పరిధి శివపురంలో నివాసాన్ని నిర్మించుకుని గృహప్రవేశం కూడా చేశారు. ఈ క్రమంలో చంద్రబాబును కూడా కడపల్లె పంచాయతీలో టీడీపీ తరఫున ప్రతినిధిగా కుటుంబ సాధికార సారథి బాధ్యతలను నిర్వర్తించనున్నారు. చంద్రబాబుకు తిమ్మరాజు పల్లె పోలింగ్ బూత్ నంబర్ 49లోని 181 నుంచి 240 వరకు ఉన్న 60మంది ఓటర్లకు కుటుంబ సాధికార సారథి వ్యవహరిస్తారు. అక్కడి ఓటర్లను కలిసి కూటమి ప్రభుత్వ పాలన, సంక్షేమ పథకాలు, ఎలా లబ్ధి పొందారు, పెండింగ్ సమస్యలపై అభిప్రాయాలను తెలుసుకోవాల్సి ఉంటుంది. అంతేకాదు చంద్రబాబు కుటుంబ సాధికార సారథిగా ఇప్పటికే ఓటర్లను ఒకసారి కలిశారు. గతేడాది జూలై 2న తిమ్మరాజుపల్లెలో




పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో అభిప్రాయాలను సేకరించారు.ముఖ్యమంత్రిగా బిజీగా ఉండే చంద్రబాబుకు కూడా పార్టీలో సాధారణ కార్యకర్త నిర్వహించే బాధ్యతల్ని అప్పగించడం విశేషం. గతేడాది నెల రోజుల పాటూ సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. టీడీపీ కుటుంబ సాధికార సారథుల నుంచి పొలిట్‌బ్యూరో సభ్యుల వరకు అందరూ ప్రజల్ని కలిశారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో జరిగి అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించి ఫీడ్‌బ్యాక్ కూడా తీసుకుని మై టీడీపీ యాప్ ద్వారా పార్టీకి వివరాలు తెలియజేశారు. అయితే చంద్రబాబుకు కూడా కుటుంబ సాధికార సారథి బాధ్యతలు అప్పగించడం చర్చనీయాంశమైంది.

# పెరట్లో రెండు మొక్కలు పెంచాడు.. మూడేళ్లు జైలుశిక్ష విధించిన కోర్టు, ఈ కేసు ఓ గుణపాఠం



అమరావతి :2022లో ఓ యువకుడు చేసిన తప్పుకు ఇప్పుడు మూడేళ్ల జైలు శిక్ష పడింది. నెల్లూరుకు చెందిన యువకుడు రవూఫ్ ఇంట్లోనే గంజాయి మొక్కల్ని పెంచాడు. తాను ఎవరికి దొరకను అనుకున్నాడు..కానీ ఈలోపు ఎక్సైజ్ పోలీసులు వెళ్లి ఈ గుట్టు బయటపెట్టారు. ఈ కేసుపై కోర్టులో విచారణ జరగ్గా.. అతడికి మూడేళ్ల పాటూ జైలు శిక్ష పడింది. నాలుగేళ్ల క్రితం కేసు ఇప్పుడు మరోసారి హాట్‌టాపిక్ అయ్యింది.ఓ యువకుడు అతి తెలివితో ఆలోచించాడు.. ఇంట్లోనే గంజాయి మొక్కల్ని పెంచి క్యాష్ చేసుకోవాలనుకున్నాడు. ఇంతలో పోలీసుల ఎంట్రీతో అడ్డంగా దొరికపోయి జైలు పాలయ్యాడు. రెండు మొక్కలు పెంచినందుకు మూడేళ్ల జైలు శిక్ష పడింది. నెల్లూరు వెంకటేశ్వరపురం పరిధిలోని జనార్దన్‌రెడ్డి కాలనీలో రవూఫ్ నివాసం ఉంటున్నాడు. 2020లో అతడు ఇంటి వెనుక పెరటిలో గంజాయి పెంచుతున్నట్లు ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులకు సమాచారం అందింది. వెంటనే అతడి ఇంటికి వెళ్లిన సిబ్బంది వెనుక పెరట్లో రెండు గంజాయి మొక్కల్ని గుర్తించారు. వెంటనే ఆ మొక్కల్ని స్వాధీనం చేసుకుని అతడ్ని అరెస్ట్ చేసి కేసు నమోదు చేశారు.ఈ కేసుపై నెల్లూరు మొదటి అదనపు జిల్లా సెషన్స్ కోర్టులో అప్పటి నుంచి విచారణ జరిగింది. రవూఫ్ నేరం చేసినట్లు రుజువు కావడంతో కోర్టు తీర్పు వెల్లడించింది. అతడికి మూడేళ్ల జైలుశిక్షతో పాటుగా రూ.10 వేల జరిమానా విధించారు. ఇలా రెండు గంజాయి మొక్కల్ని పెంచిన రవూఫ్.. తాను ఎవరికీ దొరకను అనుకున్నాడు. కానీ పోలీసులకు అడ్డంగా దొరికిపోయి మూడేళ్ల పాటూ జైలు శిక్ష అనుభవించాల్సిన పరిస్థితి. నాలుగేళ్ల క్రితం కేసులో ఇప్పుడు కోర్టు జైలు శిక్ష వేసింది.పోలీసులు ఎక్కడికక్కడే గంజాయికి అడ్డుకట్ట వేస్తుండటంతో.. ఏకంగా ఇంట్లోనే ఈ మొక్కల్ని పెంచి క్యాష్ చేసుకున్నారు. ఈ క్రమంలోనే ఎక్సైజ్ అధికారులు, పోలీస్ అధికారులు నిఘా పెంచి వారికి అడ్డుకట్ట వేస్తున్నారు. నెల్లూరు మాత్రమే కాదు గతంలో కొందరు ఇళ్లలోనే గంజాయి మొక్కల్ని పెంచుతూ పోలీసులకు దొరికిపోయారు. అంతేకాదు అవసరమైన చోట చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి తనిఖీలను ముమ్మరం చేశారు.ఏపీ ప్రభుత్వం గంజాయిపై ఉక్కుపాదం మోపుతోంది.. దీని కోసం ఈగల్ పేరుతో ఒక వ్యవస్థను ఏర్పాటు చేసింది. గంజాయి రవాణాపై నిఘా పెంచి ఎక్కడికక్కడే అడ్డుకట్ట వేస్తున్నారు. డ్రగ్స్ వద్దు బ్రో అనే నినాదాన్ని స్కూల్ స్థాయిలోకి తీసుకెళుతున్నారు. అలాగే గంజాయి, డ్రగ్స్‌తో జీవితాలు నాశనం అవుతాయని యువతకు అవగాహన కల్పిస్తున్నారు. రాష్ట్రంలో ఎన్డీపీఎస్ చట్టాన్ని కఠినంగా అమలు చేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా గంజాయి, డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలంటూ ఎన్నో కార్యక్రమాలను కూడా చేపట్టారు.

# రాయనపాడు రైల్వే స్టేషన్ లుక్ అదిరింది.. ఎయిర్‌పోర్ట్ రేంజ్‌లో, త్వరలో ప్రధాని చేతుల మీదుగా ప్రారంభం

విజయవాడ : సమీపంలో రాయనపాడు రైల్వేస్టేషన్ ఉంది. అమృత్ భారత్ పథకం కింద ఈ రైల్వే స్టేషన్‌ను అభివృద్ధి చేశారు. విజయవాడ రైల్వేస్టేషన్‌లో రద్దీని తగ్గించేందుకు ఈ స్టేషన్‌ను తీర్చిదిద్దారు. ప్రయాణికులకు సౌకర్యాలత పాటుగా అధునాతన హంగులతో లుక్ అదిరింది. త్వలోనే రాయనపాడు రైల్వే స్టేషన్‌ను ప్రారంభించనన్నారు. ఈ రైల్వే స్టేషన్‌లో పలు ఎక్స్‌ప్రెకస్ రైళ్లు కూడా ఆగుతున్నాయి.ఆంధ్రప్రదేశ్‌లో 'అమృత్ భారత్' పథకం కింద రైల్వేశాఖ రైల్వేస్టేషన్‌లను అభివృద్ధి చేస్తోంది. విజయవాడ రైల్వేస్టేషన్‌లో రద్దీని తగ్గించేందుకు ప్రత్యామ్నాయంగా ఇక్కడ మౌలిక వసతులతో పాటుగా హైటెక్ హంగులతో తీర్చిదిద్దుతున్నారు. విజయవాడకు సమీపంలో ఉన్న రాయనపాడు రైల్వేస్టేషన్ కొత్త లుక్‌లో అదిరిపోయింది. ఎయిర్‌పోర్ట్ లుక్‌లో సాంస్కృతిక, వారసత్వ సంపదను తెలియజేసేలా కొండపల్లి బొమ్మల పెయింట్స్‌తో ఆకట్టుకుంటోంది. ఈ రాయనపాడు రైల్వే స్టేషన్‌ను ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా త్వరలోనే ప్రారంభించనున్నారు.రాయనపాడు రైల్వే స్టేషన్‌ను అమృత్‌భారత్ కింద రూ.19.90 కోట్లతో అభివృద్ధి చేశారు. స్టేషన్‌లో కొత్త ప్లాట్‌ఫాంల నిర్మాణం, ప్రయాణికులు వెయిటింగ్ హాల్స్, టికెట్ కౌంటర్, ప్రయాణికులకు తాగునీటి సౌకర్యం, స్టేషన్ మాస్టర్ రూమ్, ప్లాట్‌ఫాంపై షెడ్ల నిర్మాణం చేశారు. అలాగే రైల్వే స్టేషన్ ప్రాంగణంలో మొక్కలతో గ్రీనరీ కూడా ఉంది. రైల్వే స్టేషన్‌లో చుట్టూ ప్రహరీ గోడ కూడా నిర్మించారు. ఈ రైల్వే స్టేషన్ మీదుగా ప్రతి రోజూ 12 రైళ్లు రాకపోకలు సాగిస్తున్నాయని అధికారులు తెలిపారు. వీటిలో కొన్ని ఎక్స్‌ప్రెస్ రైళ్లు కూడా ఉన్నాయి. రాబోయే రోజుల్లో ఈ రాయనపాడు రైల్వే స్టేషన్ కీలకంగా మారుతుంది అంటున్నారు.. ప్రయాణికుల సంఖ్య కూడా పెరుగుతుందని భావిస్తున్నారు.రాబోయే రోజుల్లో మరికొన్ని రైళ్లు రాయనపాడు రైల్వేస్టేషన్‌లో ఆగేందుకు అవకాశం ఉంటుందని చెబుతున్నారు అధికారులు. విజయవాడ రైల్వేస్టేషన్‌లో రద్దీ, ఒత్తిడి తగ్గించేందుకు ఇలా ప్లాన్ చేస్తున్నారట. విశాఖపట్నం వైపు వెళ్లే రైళ్లు, అటు నుంచి వచ్చే రైళ్లు విజయవాడ స్టేషన్‌కు వెళ్లకుండానే




రాయనపాడు రైల్వేస్టేషన్‌కు వచ్చేలా ట్రాక్‌లు ఉన్నాయి. అంతేకాదు రాయనపాడులో రైలు దిగిన ప్రయాణికులు విజయవాడకు చేరుకునేందుకు ఆర్టీసీ బస్సుల్ని ఏర్పాటు చేయనున్నారు. అయితే రాత్రి వేళల్లో కూడా బస్సులు నడిపేలా చూడాలని ప్రయాణికులు కోరుతున్నారు. రాయనపాడు రైల్వే స్టేషన్ హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారికి సమీపంలో ఉండటం కూడా కలిసొస్తుంది. మొత్తం మీద రాయనపాడు రైల్వే స్టేషన్‌లో అభివృద్ధి పనుల్ని వేగంగా పూర్తి చేసి ప్రారంభించేందుకు సిద్ధమయ్యారు రైల్వే అధికారులు.

# Plan to Develop Suryalanka on Goa Lines Presented to CM

## Collector Vinod Kumar briefs Chandrababu Naidu at Collectors' Conference; CM appreciates initiative



Royal journalism (Amaravati) March 12: District Collector Dr. V. Vinod Kumar has presented a comprehensive plan to develop Suryalanka Beach on the lines of Goa's beach tourism model. The proposal was discussed on Thursday during the second day of the Collectors' Conference held at the State Secretariat under the chairmanship of Chief Minister N. Chandrababu Naidu.On the occasion, the Collector submitted a detailed project report on the proposed development of Suryalanka Beach to the Chief Minister. During the lunch break session, he also explained the findings of the study conducted in Goa and highlighted how the best practices followed there could be adopted for the development of Suryalanka.Responding to the presentation, the Chief Minister asked whether Bapatla could be developed into another Goa-like beach destination and sought further details about the plan. After listening to the presentation, the Chief Minister reportedly appreciated the initiative taken by the district administration. Collector Vinod Kumar informed that development works could be taken up at a faster pace once the State Government finalises and approves the policy on the establishment of beach shacks. He said a team of officials had visited Goa for three days to study its beach tourism model and operational policies. Based on the observations, a comprehensive report has already been submitted to the Government.He further stated that the development plan had been prepared in line with the Chief Minister's vision to transform Bapatla Beach into a major tourism destination. If the new policy is implemented before the onset of the monsoon season, the project could yield better results, he added.The Collector also elaborated on the tourism development plan and sought the State Government's support in resolving certain technical aspects. Responding positively, the Chief Minister assured that all necessary steps would be taken to promote the development of Suryalanka Beach and strengthen tourism in the region.

# Instant Gas Delivery" Scam: SP Warns Public Against Fake Booking Websites


## Cyber criminals targeting people searching for LPG booking online; strict action against those creating artificial shortage



Royal journalism (Bapatla) March 12:Superintendent of Police B. Umamaheshwar has cautioned the people of Bapatla district to remain highly alert against a new form of cyber fraud being carried out in the name of LPG gas booking.In a statement issued on Thursday, the SP said cyber criminals are taking advantage of rumours about cooking gas shortages and the anxiety among the public. Fraudsters are specifically targeting people who search online for gas cylinder bookings and are trapping them through fake websites and misleading advertisements.The SP explained that the scammers circulate fake advertisements on social media claiming immediate delivery of LPG cylinders or allocation of additional cylinders. They also send fraudulent links through WhatsApp messages and SMS, directing people to fake websites to make advance payments.He warned that any messages promising urgent gas supply after online payment are most likely cyber scams. People should avoid clicking on suspicious links and should not make payments through unknown websites, he said.The SP advised the public to use only the official websites of gas companies or contact authorised local gas agencies for LPG cylinder bookings and online payments. He further cautioned people not to share confidential information such as bank account details, OTPs, or UPI PIN numbers with unknown individuals or on suspicious platforms.Entering personal details on fake websites could lead to financial fraud and result in bank accounts being emptied, he warned.The SP also stated that strict legal action would be taken against anyone spreading false rumours about LPG shortages or attempting to create an artificial scarcity for illegal gains.People who fall victim to cyber fraud are advised to immediately contact the Cyber Crime Helpline 1930 or lodge a complaint on the official portal www.cybercrime.gov.in, he added.

# A Democracy deserves acculturated and active mind

Gandhi foresaw the flaws in elections, long before independence. Today's youth must rediscover that vision to revive a nation straying from its founding ideals  The 20th century was, along with great strides in science and technology, World War I and World War II, also the witness of liberation movements, social reforms, democracies taking root, and —most importantly —the emergence of high aspirations, hopes of progress and development in practically every newly liberated country.There were great expectations for the creation of a world of peace, harmony, social synchronisation, and religious amity. Gandhi, Mandela, Martin Luther King Jr, and many others on the political side, along with scientists like Einstein, Niels Bohr, and several leading personalities on various fronts, ignited a picture of a beautiful, better, and harmonious world.The UNO (now UN) was created and was projected as the global decision-making body that would be morally and ethically equipped enough to prevent hatred, violence, and wars. There would be social, moral, and ethical emancipation, and inhuman practices like apartheid, untouchability, and racial and religious discrimination would vanish from the face of the earth. This was the general perception also during the Indian freedom struggle. Unfortunately, the dawn of independent India was swathed in bloodshed, hatred, violence, and terrible loss of human life. India suffered immensely in parti-



tion. Worst was the distrust generated between the two major communities — the removal of which has certainly impacted the pace of India's progress.There were challenges of poverty, illiteracy, lack of resources, and many others. But hopes did not diminish at any stage. They remained high not only in India but among the people of all the exploited and humiliated nations that had been squeezed for centuries by the inhuman colonial regimes all over the world, particularly by the Europeans. In India, the common man perceived a system of governance that would be free from corruption, infliction of humiliation in Government offices, and where the police would no longer be a dreaded entity. How could our own people in routine Government jobs exploit us when they would be working in a Government headed by our own people? People had full faith in the sincerity, honesty, and integrity of their leadership. In India, expectations were extremely high: once we were a free nation, there would be no corruption, no injustice, no humiliation or discrimination on the basis of caste and creed — and, most importantly, no untouchability; no ban on entry into temples or denial of movement on certain roads. Who could have envisioned the future of India in greater depth than Mahatma Gandhi? In a letter he wrote in 1922, he envisioned the realistic situation that was to unfold once independence was achieved: "We should remember that immediately on the attainment of freedom, our people are not going to secure happiness. As we become independent, all the defects of the system of elections, injustice, the tyranny of the richer classes, as also the burden of running administration, are bound to come upon us. People would begin to feel that during those days, there was more justice, there was better administration, there was peace, and there was honesty to a great extent among the administrators compared to the days after independence. The only benefit of independence, however, would be that we would get rid of slavery and the blot of insult resulting therefrom."Further: "But there is hope, if education spreads throughout the country. From that, people would develop from their childhood qualities of pure conduct, God-fearing nature, and love. Swaraj would give us happiness only when we attain success in the task. Otherwise, India would become the abode of grave injustice and tyranny of the rulers." I could never properly comprehend the first one of the above four: defects of elections! How could he talk of the defects of elections in 1922? His apprehension has proved most accurate on this count, and it is impacting the other three just as menacingly. Having gone through numerous elections at the national, state, and panchayat levels, it has become fully clear to one and all that democratic functioning — and reaping its fruits judiciously — requires elections to be conducted in a transparent manner with honesty and integrity, in a purely sound moral and ethical environment.The nation has repeatedly witnessed how political parties focus attention on openly attempting to create their own clusters of people on the basis of all that was not expected of them by the Constitution of India, and in fact, was clearly prohibited.The caste combinations, communal angle, regional and linguistic appeals to the voters are being openly practised. The rise of such practices began to flourish only after the dilution of Gandhian values became visible all around, after around two decades of independence. Luminaries like Sardar Patel, Dr Rajendra Prasad, Lal Bahadur Shastri, Dr Bidhan Chandra Roy, and Pandit Govind Ballabh Pant had gone. The generations of young leaders had witnessed that winning elections was the first step towards power, authority, perks, and privileges — and finally, assets and the rise of their near and dear ones. Drifting towards that was not tough.

# Aging dams: India's struggle to manage flood risks in a changing climate

The monsoon season has now enveloped the entire subcontinent. While intense and prolonged heatwaves threatened human lives before the rains, the country is now grappling with a different set of challenges-erratic and heavy rainfall, both driven by climate change. These unpredictable downpours are making the management of large dams and reservoirs increasingly difficult in India.Reports from Himachal Pradesh have confirmed damage to the Patikari Hydroelectric Project (HEP) and the Jiwa Small HEP due to cloudbursts. In Kangra district, several workers from the under-construction Indira Priyadarshini Hydel Project went missing after a flash flood struck the site on June 25. In southern India, dams remain on high alert as heavy rains persist across the region. Thirteen shutters of the Mullaperiyar Dam were opened to release water into the Periyar River, with the water level approaching full capacity. The situation is likely to deteriorate further in the coming months, potentially leading to rain-related disasters.In October 2023, a sudden calamity in Sikkim became a pivotal moment in the discourse on dam safety and climate change. A Glacial Lake Outburst Flood (GLOF) from South Lhonak Lake triggered devastation at the 1,200MW Teesta 3 hydropower project in Chungthang, claiming 42 lives and affecting 88,000 people throughout the Teesta basin. This tragedy ignited urgent discussions about the management, safety, and long-term sustainability of dams across India.India ranks as the third-largest dam-owning country in the world, following China and the United States. According to the National Register of Large Dams 2023, the country has over 6,200 large dams. Of these, around 70 per cent are more than 25 years old, 1,034 are between 50 and 100 years old, and 234 are over a century old. Recent inspections have revealed that two dams have critical defects that could lead to failure, while 183 others have issues requiring urgent intervention.Although India's dam safety standards are on par with those of developed countries, there have been several notable cases of dam failures and poor maintenance. Passed as a response to deficient surveillance and maintenance, India came up with the Dam Safety Act in 2021 for "proper surveillance, inspection, operation and maintenance of selected dams to prevent dam failures and ensure their safe functioning". It gave way to the formation of a National Committee on Dam Safety to oversee dam safety policies and regulations, a National Dam Safety Authority to look into implementation issues involving States, a State Committee on Dam Safety (SCDS) and State Dam Safety Organisation (SDSO). The law also calls for comprehensive safety reviews of all dams by an independent panel of experts, besides making it compulsory for the dam owners to take time-bound safety actions.Crucially, the Act mandates the implementation of emergency action plans and early warning systems (EWS) — measures that were missing at the Sikkim hydroelectric project.



Former Union Power Minister RK Singh publicly acknowledged that the presence of an EWS could have significantly reduced the damage to the Teesta II dam at Chungthang. Similarly, an investigation into the 2014 Beas River tragedy — where 24 students from Andhra Pradesh were swept away by the sudden release of 450 cumecs of water — highlighted the lack of an EWS at the Larji Dam in Himachal Pradesh. The report cited "a complete disconnect between the generation engineering team and barrage staff" as one of the primary causes of the incident. The incident was cited by Himachal Pradesh chief secretary Prabodh Saxena in 2023 when he pitched for stringent action against dam authorities for failing to fulfil their duties. Saxena had pointed out that though a part of the devastation is bound to be natural, the responsibility of the dam authorities must also be fixed for failing to comply with the laws."It is time to send notices and not letters or reminders," the chief secretary had told the officers, attributing the damage to negligence in adhering to dam safety checks as per the Dam Safety Act 2021. In January this year, the Supreme Court expressed dissatisfaction with the slow implementation of the Dam Safety Act. During a hearing on the Mullaperiyar Dam case, the Apex Court criticised the executive for failing to act promptly, stating that it had yet to "rise from its slumber" despite the Act being passed by Parliament. The court also rebuked the central Government for its delay in establishing the National Committee on Dam Safety, which was legally required to be formed within 60 days of the Act taking effect.The slow pace of early warning system (EWS) installations has become a growing concern as well. Since the Dam Safety Act was passed, less than 4 per cent of large dams have been equipped with EWS. Questions are also being raised about the adequacy of manpower to effectively implement the Act. Following the establishment of the National Dam Safety Authority (NDSA), over 200 officials from the Central Water Commission (CWC) were reassigned to the NDSA secretariat and given additional responsibilities. This shift has impacted the functioning of the CWC, which plays a vital role in overseeing the control, conservation, and management of India's water resources.Experts believe that the Dam Safety Act holds significant potential to address existing gaps, provided it is implemented without delay. The World Bank, a key funding partner in India's ambitious Dam Rehabilitation and Improvement Project (DRIP), has highlighted the growing challenges posed by erratic rainfall patterns and their impact on dam safety.Under DRIP Phases II and III, and with financial support from both the World Bank and the Asian Infrastructure Investment Bank, India plans to rehabilitate 736 dams across 19 states over 10 years, with a total budget allocation of `10,211 crore. However, positive outcomes can be realised promptly only when political will, bureaucratic efficiency, financial prudence, and institutional capacity align and work together in harmony. Additionally, investments must prioritise technologies that are affordable, socially and culturally appropriate, and environmentally sustainable.The season of heightened flood fears has arrived once again. With the Dam Safety Act in force since 2021, the Government's responsibility and accountability for preventing such disasters have become even more pronounced.Making data public and ensuring that standard operating procedures are robust and accessible to people may be a good starting point to achieve the objectives.


# Reviving India's Ancient Travel Legacy

Today, with rising environmental consciousness and expanding highway networks, eco-tourism along national and state highways is emerging as a promising frontier — melding nature conservation, cultural heritage, and rural prosperityHistorically, travel tourism in India is 2,500 years old, dating back to the creation of urban settlements by the Indus Valley Civilisation. During the medieval period, food dhabas (eateries) known as sarais were the main harbinger of intercultural food and travel tourism along the Grand Trunk Road, which was the main artery for trade at the time.However, modern tourism in India started after Independence when the Tourist Traffic Committee was set up in 1948, which recommended ways to promote tourism in the country. Tourism is the most important driving force of the economy in both developed and developing nations. To regulate tourist behaviour, the concept of eco-tourism has now become the hallmark of clean and nature-friendly tourism.Late Ignatius Amaduwa Atigbi was one of the key figures in planning global tourism, and is recognised as the 'Father of World Tourism Day' since 1979, when the United Nations World Tourism Organisation accepted his proposal to celebrate 27 September as World Tourism Day.Tourism in India has been steadily becoming a key driver of the country's economic growth. Tourism directly contributes 2.78 per cent to GDP, and if we add the indirect contribution, it adds up to 5.82 per cent. Not only that, tourism contributes to around 8 per cent of direct and indirect employment. In 2024, people spent `21 trillion on tourism and created 46 million jobs, with projections to reach `35 trillion by 2025.As tourism grows, more emphasis is being laid on eco-tourism — both for environmental reasons and to promote the sustainable use of the country's diverse landscapes and natural features. One of the emerging opportunities for eco-tourism lies along national and state highways, which pass through varied landscapes.Over the last 10 years, the national highways network has grown by 60 per cent — from 91,287 km in 2014 to 146,955 km in 2024 — offering tremendous economic opportunity.All over the world, especially in European countries and the United States, highway motels and resorts are the backbone of tourism and, by extension, the economy. It is worthwhile to examine successful examples of highway tourism initiated by forest departments, which not only spread messages of conservation but also show how natural beauty can enhance the travel experience and generate wealth in the hinterlands. One such iconic example is Cheetal Grand, located around 100 km from Delhi on the Delhi–Dehradun highway, situated on the outskirts of Khatauli town in Muzaffarnagar district, Uttar Pradesh. The Divisional Forest Officer overseeing Muzaffarnagar district established a highway eco-tourism eatery in 1974 in Khatauli with the help of Mr NM Khan, an experienced food expert.He founded the Cheetal Deer Park Restaurant beside the Upper Ganga Canal, offering visitors a unique experience of dining amidst wildlife enclosures. With the dedication of Mr Khan and the high quality of food, excellent staff behaviour, and an ambience set in sylvan surroundings — with the support of his sons — Cheetal grew by leaps and bounds.Gradually, the owner established Cheetal Grand at National Highway 58, where they had a larger space to attract nature lovers by creating a mini-zoo, especially featuring birds from around the world.It was superbly maintained by Mr Urooj Nisar, the Managing Director of Cheetal Motels. It is now a world-class restaurant, known for the brand value of its food and natural ambience. When the highway route shifted, the restaurant reopened near the Khatauli bypass and continues to draw massive footfall. The puffy omelette, pakoras, toasts, and sandwiches are particularly popular, not to mention the mouth-watering rajma-chawal. Around 40 per cent of visitors come specifically for these items. Local entrepreneurs also sell their handmade crafts here — like Khurja pottery — making it an international-standard success story in roadside eco-tourism.However, the present facility does not quite match the previous one, which was on a larger plot in Khatauli and had more cultural appeal. Due to increased traffic to Dehradun and Mussoorie, the newer site is often crowded.Yet, it still reflects civilisational values in its management, staff selection, and the quality and variety of food. If Indian entrepreneurs wish to replicate this model, Cheetal Grand is an excellent example to follow. Several similar spots are emerging across the country, but they need scaling up and better integration of India's civilisational ethos. Smile Stone, another elegant small restaurant, located 90 km from Pune and 20 km from Ahmednagar, offers a variety of cuisines and is a favourite with travellers. Punjabi dhabas also serve some of the best roadside food, although many still need improvements in hygiene and cleanliness to become true brand experiences.A few — like Amrik Sukhdev Dhaba on the Delhi–Chandigarh highway, Puran Singh ka Dhaba in Ambala, and Haveli on the Jalandhar–Ludhiana highway — attract many tourists with their North Indian offerings and charming ambience. Likewise, Saravana Bhavan, the South Indian restaurant chain, is now a pan-Indian phenomenon offering excellent South Indian fare. The future of wealth creation in rural and semi-rural areas lies in landscape eco-tourism along highways, offering both employment opportunities and relaxation for the middle class looking to escape the urban cacophony and pollution.The Government of India should establish an Eco-Development Board to plan not just forest-based eco-tourism, but also a structured framework for highway landscape management. A national and state-level structure is vital to meet climate goals. The new tourism policy should mandate that highway restaurants reserve space to showcase local cultural traditions, tree species, handicrafts, small-scale industrial products, tribal arts, medicines, and other artisan items. There is an urgent need to broaden the economic ecosystem — and highway eco-tourism may be the catalyst that propels India closer to its goal of becoming a developed nation.



RNI : APBIL/2023/86665
రాయల్ జర్నలిజం
నిజానికి రాయల్ స్వరం
ROYAL JOURNALISM








# అప్పుడు.. ఇప్పుడు ఆర్‌సీబీతోనే.. టైటిల్ కావ్య పాపదేనా?





ఐపీఎల్ 2026 సీజన్ షెడ్యూల్‌ను భారత క్రికెట్ నియంత్రణ మండలి(బీసీసీఐ) అధికారికంగా ప్రకటించింది. పలు రాష్ట్రాల్లో ఎన్నికల నేపథ్యంలో 20 మ్యాచ్‌ల షెడ్యూల్‌నే వెల్లడించిన సంగతి తెలిసిందే. మార్చి 28 నుంచి ఈ ధనాధన్ లీగ్ మొదలవ్వనుంది. తొలి మ్యాచ్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ)తో మన సన్‌రైజర్స్ హైదరాబాద్(ఎస్‌ఆర్‌హెచ్) తలపడనుంది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగా ఈ మ్యాచ్ జరగనుంది.అయితే సన్‌రైజర్స్ హైదరాబాద్ విజేతగా నిలిచిన ఐపీఎల్ 2016 సీజన్‌లోనూ ఆర్‌సీబీతోనే ఆరెంజ్ ఆర్మీ తమ క్యాంపైన్‌ను ప్రారంభించింది. బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదికగానే ఈ మ్యాచ్ జరగడం విశేషం. 10 ఏళ్ల తర్వాత సన్‌రైజర్స్ హైదరాబాద్ మళ్లీ ఆర్‌సీబీతోనే చిన్నస్వామి స్టేడియం వేదికగా తమ క్యాంపైన్‌ను ప్రారంభిస్తుండటంతో సెంటిమెంట్ రిపీట్ అవుతుందని ఫ్యాన్స్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. టైటిల్ లోడింగ్ అంటూ కామెంట్ చేస్తున్నారు.

అప్పుడు ఓటమితో షురూ..

అయితే ఐపీఎల్ 2016 సీజన్‌లో ఆర్‌సీబీ-సన్‌రైజర్స్ హైదరాబాద్ మధ్య జరిగిన మ్యాచ్ ఆ టోర్నీకి నాలుగోది. మొదటిది కాదు. ఈ మ్యాచ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ 45 పరుగుల భారీ తేడాతో ఓటమిపాలైంది. తమ క్యాంపైన్‌ను ఓటమితో ప్రారంభించినా.. ఫైనల్లో ఆర్‌సీబీని ఓడించి టైటిల్‌ను అందుకుంది. డేవిడ్ వార్నర్ సారథ్యంలో అద్భుత ప్రదర్శనతో ఛాంపియన్‌గా నిలిచిన సంగతి తెలిసిందే.తాజా ఐపీఎల్ 2026 సీజన్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మళ్లీ ఆర్‌సీబీతో చిన్నస్వామి స్టేడియం వేదికగా తమ క్యాంపైన్‌ను ప్రారంభిస్తుండటంతో కాటేరమ్మ కొడుకులకు టైటిల్ ఖాయమని, కావ్య పాపదే ట్రోఫీ అని ఆరెంజ్ ఆర్మీ ఫ్యాన్స్ కామెంట్ చేస్తున్నారు.

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఫస్ట్ ఫేజ్ షెడ్యూల్

ఐపీఎల్ 2026 షెడ్యూల్ ఫస్ట్ ఫేజ్‌లో సన్‌రైజర్స్ హైదరాబాద్ మొత్తం 4 మ్యాచ్‌లు ఆడనుంది. ఇందులో మూడు మ్యాచ్‌లు ఇతర జట్ల వేదికల్లో ఆడనుండగా.. ఒకే ఒక్క మ్యాచ్ హైదరాబాద్ వేదికగా లక్నో సూపర్ జెయింట్స్‌తో తలపడనుంది.

మార్చి 28: రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు జం సన్‌రైజర్స్ హైదరాబాద్ (రాత్రి 7:30, బెంగళూరు)

ఏప్రిల్ 02: కోల్‌కతా నైట్ రైడర్స్ జం సన్‌రైజర్స్ హైదరాబాద్ (రాత్రి 7:30, కోల్‌కతా)

ఏప్రిల్ 05: సన్‌రైజర్స్ హైదరాబాద్ జం లక్నో సూపర్ జెయింట్స్ (మధ్యాహ్నం 3:30, హైదరాబాద్) - హోమ్ మ్యాచ్

ఏప్రిల్ 11: పంజాబ్ కింగ్స్ జం సన్‌రైజర్స్ హైదరాబాద్ (మధ్యాహ్నం 3:30, న్యూ చండీగఢ్)

ఐపీఎల్ 2026 వేలంలో సన్‌రైజర్స్ కొనుగోలు చేసిన ఆటగాళ్లు:

సలీల్ అరోరా(రూ.1.50 కోట్లు), శివాంగ్ కుమార్(రూ.30 లక్షలు), క్రెయిన్స్ ఫులెట్రా(రూ.30 లక్షలు), సాకిబ్ హుస్సేన్(రూ.30 లక్షలు), ఓంకార్ తర్మలె(రూ.30 లక్షలు), ప్రఫుల్ హింగే(రూ.30 లక్షలు), అమిత్ కుమార్(రూ.30 లక్షలు), లియామ్ లివింగ్ స్టోన్(రూ.13 కోట్లు), శివమ్ మావి(రూ.75 లక్షలు), జాక్ ఎడ్వర్డ్స్(రూ.3 కోట్లు).

సన్‌రైజర్స్ హైదరాబాద్ రిటైన్ లిస్ట్:

ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ, అనికేత్ వర్మ, ఆర్ సమరన్, ఇషాన్ కిషన్, హెన్రీచ్ క్లాసెన్, నితీష్ కుమార్ రెడ్డి, హర్ష్ దూబే, కామిందు మెండీస్, హర్షల్ పటేల్, బ్రైడన్ కార్స్, ప్యాట్ కమిన్స్, జయదేవ్ ఉనాద్కత్, ఇషాన్ మలింగా, జీషన్ అన్సారీ.

# ధురంధర్ 2కి పోటీగా డెకాయిట్.. హీరో ఏమన్నారంటే?



బాక్సాఫీస్ వద్ద కొన్నిసార్లు పోటీ కంటే వ్యూహం ముఖ్యం. అడివి శేష్ నటిస్తున్న క్రేజీ ప్రాజెక్ట్ 'డెకాయిట్' విషయంలో కూడా ఇదే జరుగుతోంది. మార్చిలో విడుదల కావాల్సిన ఈ సినిమా ఇప్పుడు ఏప్రిల్ 10కి వెళ్లడం వెనుక బాలీవుడ్ భారీ చిత్రం 'ధురంధర్ 2' ప్రభావం ఉందని వార్తలు వస్తున్నాయి. అయితే దీనిపై శేష్ స్పందిస్తూ, ఇది పోటీ కాదని, కళాత్మక గౌరవం అని చెబుతూనే 'ధురంధర్ 2' మేకింగ్‌పై ప్రశంసలు కురిపించారు. శేష్ వ్యాఖ్యలు ఇప్పుడు ఇండస్ట్రీలో హాట్ టాపిక్‌గా మారాయి..ఆ వివరాలు చూద్దాం .మార్చి 19న విడుదలవుతున్న బాలీవుడ్ బిగ్గెస్ట్ బ్లాక్ బస్టర్ 'ధురంధర్' సీక్వెల్‌పై అడివి శేష్ అద్భుతమైన స్పందన ఇచ్చారు. "ఆర్ట్‌లో ఎప్పుడూ పోటీ ఉండదు. 'ధురంధర్' ట్రైలర్ చూస్తున్నప్పుడే నాకు ఇది గోల్డ్ కాదు, ప్లాటినం అనే ఫీలింగ్ వచ్చింది" అని ఆయన ప్రెస్ మీట్‌లో పేర్కొన్నారు. గతంలో 'KGF' రిలీజ్ అయినప్పుడు కూడా, అందులో ఉంది గన్ కాదు బజూకా అని ట్వీట్ చేసిన మొదటి తెలుగు హీరో తనేనని గుర్తు చేశారు. మంచి సినిమాలను గుర్తించడంలో శేష్ ఎప్పుడూ ముందే ఉంటారు అనడానికి ఇదొక నిదర్శనం.'డెకాయిట్' తెలుగుతో పాటు హిందీలో కూడా పాన్ ఇండియా స్థాయిలో విడుదలవుతోంది. మార్చిలో 'ధురంధర్ 2' వంటి భారీ చిత్రం వస్తున్నప్పుడు నార్త్ ఇండియాలో థియేటర్లు మరియు స్క్రీన్లు దొరకడం కష్టమవుతుంది. అందుకే రిస్క్ తీసుకోకుండా ఏప్రిల్ 10న సోలో రిలీజ్ కోసం చిత్ర బృందం నిర్ణయించుకుంది. ఏప్రిల్ నెలలో సమ్మర్ సెలవులు కూడా తోడవుతాయి కాబట్టి, బాక్సాఫీస్ వద్ద భారీ వసూళ్లు రాబట్టడానికి ఇది సరైన సమయమని నిర్మాతలు భావిస్తున్నారు.ఇక క్వాలిటీ విషయంలో రాజీ పడని శేష్, తన సినిమాకు సరైన ప్లాట్‌ఫామ్ ఉండాలనే ఈ నిర్ణయం తీసుకున్నారు.వరుస హిట్లతో దూసుకుపోతున్న అడివి శేష్‌పై ప్రేక్షకుల్లో భారీ నమ్మకం ఉంది. 'మేజర్' 70 కోట్లు, 'హిట్-2' 50 కోట్లు వసూలు చేసిన నేపథ్యంలో, ఈ 'డెకాయిట్' అంతకంటే పెద్ద రేంజ్‌లో వసూళ్లు సాధిస్తుందని ట్రేడ్ వర్గాలు అంచనా వేస్తున్నాయి. గ్రిప్పింగ్ యాక్షన్ లవ్ స్టోరీగా వస్తున్న ఈ సినిమాకు ఏప్రిల్‌లో పోటీ లేకపోవడం పెద్ద ప్లస్ పాయింట్. శేష్ చెప్పినట్లుగా ఇతర సినిమాలను గౌరవిస్తూనే, తన సినిమాను సరైన సమయంలో ప్రేక్షకుల ముందుకు తెచ్చి బాక్సాఫీస్ వద్ద మరో బ్లాక్ బస్టర్ హిట్ కొట్టేందుకు ఆయన సిద్ధమయ్యారు. సినిమాల మధ్య పోటీ కంటే సహకారం మరియు సరైన విడుదల సమయం ముఖ్యం అని అడివి శేష్ మరోసారి నిరూపించారు. 'ధురంధర్ 2' మేకింగ్‌ను గౌరవిస్తూనే, తన 'డెకాయిట్' సినిమాను సమ్మర్ కానుకగా సోలోగా తీసుకురావడం తెలివైన నిర్ణయం.ఇక ఏప్రిల్ 10న థియేటర్లలో ఈ యాక్షన్ డ్రామా ఎలాంటి సంచలనం సృష్టిస్తుందో చూడాలి.

# అల్యూమినియం ఫ్యాక్టరీలో బాలయ్య జేసీబీ ఫైట్..!



నందమూరి బాలకృష్ణ కొత్త సినిమా చీదీఖ111 షూటింగ్ ప్రస్తుతం వేగంగా కొనసాగుతోంది. ఈ సినిమాను దర్శకుడు గోపీచంద్ మలినేని తెరకెక్కిస్తున్నారు. ఈ క్రమంలో ఈ సినిమా షూటింగ్ గురించి ఒక వార్త తెగ వైరల్ అవుతుంది. అదేమిటంటే ప్రస్తుతం హైదరాబాద్‌లోని అల్యూమినియం.. ఫ్యాక్టరీలో కీలక సన్నివేశాలను చిత్రీకరిస్తున్నారు.ఈ షెడ్యూల్‌లో ప్రత్యేకంగా జేసీబీ ఫైట్ సీన్ చిత్రీకరిస్తున్నారు. ఈ యాక్షన్ ఎపిసోడ్‌ను వెంకట్ మాస్టర్ కొరియోగ్రఫీ చేస్తున్నారు. రాత్రి ఎఫెక్ట్‌లో ఈ ఫైట్ సీన్ షూట్ జరుగుతోంది. సినిమా టీమ్ తెలిపిన ప్రకారం ఈ షెడ్యూల్ ఈ నెల 19వ తేదీ వరకు కొనసాగుతుంది. ఇక ఈ సినిమాలో ఈ సీన్ హైలైట్ గా నిలవనుంది అని సమాచారం.ఇక ఈ సినిమా విషయానికి వస్తే..అఖండ 2 విడుదల తర్వాత బాలకృష్ణ కొంత విరామం తీసుకున్నారు. ఆ తర్వాత ఆయన గోపీచంద్ మలినేని దర్శకత్వంలో ఈ చిత్రాన్ని మొదలుపెట్టారు.అయితే మార్కెట్ పరిస్థితులు.. బడ్జెట్ పరిమితులు కారణంగా ఆ ప్రాజెక్ట్‌లో కొన్ని మార్పులు జరిగాయి. దీంతో దర్శకుడు కొత్త కథపై పని చేశారు. ఆ కారణంగా NBK111 ప్రారంభం కొన్ని నెలలు ఆలస్యమై.. ఒక వారం ముందే షూటింగ్ మొదలుపెట్టింది. మొదటి షెడ్యూల్‌లోనే ఈ అల్యూమినియం ఫ్యాక్టరీ.. భారీ యాక్షన్ ఎపిసోడ్‌ను తెరకెక్కిస్తున్నారు. ఈ సినిమాలో బాలకృష్ణకు జోడీగా నయనతార నటిస్తున్నారు. ప్రముఖ సంగీత దర్శకుడు థమన్ ఈ చిత్రానికి సంగీతం అందిస్తున్నారు.ఈ సినిమాను నిర్మాత వెంకట సతీష్ కిలారు భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌పై ప్రేక్షకుల్లో మంచి అంచనాలు ఉన్నాయి. సినిమా టీమ్ ఈ చిత్రాన్ని ఈ ఏడాది దసరా సందర్భంగా విడుదల చేయాలని లక్ష్యంగా పెట్టుకుంది. షూటింగ్ పూర్తయ్యాక బాలకృష్ణ తన తదుపరి చిత్రం NBK112 పనులు కూడా ప్రారంభించే అవకాశం ఉంది.

# బేబీ పింక్ లెహంగాలో ఆకట్టుకుంటున్న బేబమ్మ.. లుక్స్ అదుర్స్!



ప్రస్తుత కాలంలో హీరోయిన్లు ఎక్కువగా సోషల్ మీడియా ఫ్లాట్ ఫామ్ ను ఉపయోగిస్తూ తమ అందాలను ఆరబోస్తూ ఫాలోవర్స్ ను పెంచుకుంటున్నారు. ఒకవైపు హీరోయిన్ గా బిజీగా ఉంటూనే.. మరొకవైపు అభిమానులకు ఎప్పటికప్పుడు చేరువలో ఉండడానికి గ్లామర్ వలకబోస్తూ ప్రత్యేకంగా ఫోటోషూట్ నిర్వహిస్తూ మరీ.. వాటిని షేర్ చేస్తున్నారు. ఈ క్రమంలోనే తాజాగా మొదటి సినిమాతోనే 100 కోట్ల క్లబ్లో చేరి అందరి దృష్టిని తన వైపు తిప్పుకున్న బేబమ్మ అలియాస్ కృతి శెట్టి గురించి పరిచయాలు ప్రత్యేకంగా అవసరం లేదు.కన్నడ ఇండస్ట్రీకి చెందిన కృతి శెట్టి.. తెలుగులో సుకుమార్ శిష్యుడు బుచ్చిబాబు సనా తొలి ప్రయత్నంలో చేసిన 'ఉప్పెన' సినిమా ద్వారా ఇండస్ట్రీకి పరిచయమైంది. మొదటి సినిమాలో బేబమ్మ క్యారెక్టర్ లో తన పాత్రలో లీనం అయిపోయి అందరి దృష్టిని ఆకట్టుకుంది. ఇందులో మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా నటించారు. పైగా దర్శకుడికి, ఈ నటీనటులు ఇద్దరికీ కూడా ఈ సినిమా మొదటి సినిమా కావడం గమనార్హం . మొదటి సినిమానే అయినా అందరి దృష్టిని ఆకట్టుకున్నారు. వంద కోట్ల క్లబ్లో చేరి మెప్పించారు. పైగా ఈ చిత్రానికి బోలెడు అవార్డులు కూడా లభించాయి.ఈ సినిమా ఇచ్చిన ఫలితం ఈమెకు వరుసగా అవకాశాలు అందించింది. అలా నానితో కలిసి శ్యామ్ సింగరాయ్, నాగచైతన్య, నాగార్జున కలయికలో వచ్చిన బంగార్రాజు సినిమాలో నాగచైతన్య సరసన నటించి హ్యాట్రిక్ విజయాన్ని సొంతం చేసుకుంది.ఇక తర్వాత ఆ అమ్మాయి గురించి మీకు చెప్పాలి, ది వారియర్, మాచర్ల నియోజకవర్గం, కస్టడీ , మనమే, అన్నగారు వస్తారు ఇలా పలు చిత్రాలు చేసింది. కానీ ఏవి కూడా మంచి విజయాన్ని అందించలేదు. కానీ ఇప్పుడు కోలీవుడ్లో బిజీ అయిపోయిన ఈమె.. మరొకవైపు అభిమానులను ఆకట్టుకోవడానికి మీడియాలో బిజీగా మారిపోయింది. అందులో భాగంగానే తాజాగా ఇన్స్టాగ్రామ్ వేదికగా బేబీ పింక్ కలర్ లో లెహంగా ధరించి.. తన అందాలతో మెస్మరైజ్ చేసింది. భిన్నమైన ఫోటోషూట్ తో అభిమానులను విపరీతంగా ఆకట్టుకుంది కృతి శెట్టి. ప్రస్తుతం పింక్ కలర్ లెహంగాలో తన మేని ఛాయను మిళితం చేస్తూ .. షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ గా మారుతున్నాయి.కృతి శెట్టి ప్రస్తుత సినిమాల విషయానికి వస్తే..ప్రదీప్ రంగనాథన్ తో కలిసి లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ అనే రొమాంటిక్ డ్రామా చిత్రంలో నటించిన ఈమె.. జయంరవి ప్రధాన పాత్రలో నటిస్తున్న జీనీ అనే భారీ బడ్జెట్లో భాగమైంది. అలాగే టోవినో థామస్ సరసన మలయాళ చిత్రం ఏ ఆర్ ఎం లో కూడా నటిస్తోంది. అంతేకాదు మరికొన్ని తమిళ , తెలుగు చిత్రాలు లైన్లో పెట్టినట్లు సమాచారం.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM